# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 05 జనవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 248 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:07 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ప్రపంచానికి వ్యాక్సిన్ అందించగలిగాం

**భారత్ బయోటెక్ కో-ఫౌండర్ సుచిత్ర ఎల్ల**

హైదరాబాద్,జనవరి4(ప్రజాజ్యోతి): కరోనా సమయంలో వ్యాక్సిన్ అందించగలిగే స్థాయికి మనం చేరుకున్నామని భారత్ బయోటెక్ కో-ఫౌండర్ సుచిత్ర ఎల్ల అన్నారు. వసుధైక కుటుంబంతోనే అన్ని

మిగతా1 2లో..

## పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి సాయం

కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,జనవరి4(ప్రజాజ్యోతి): పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అన్ని రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులతో

మిగతా 2లో..

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ

గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు

గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది

గ్రామీణ భారత మహోత్సవంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,జనవరి4(ప్రజాజ్యోతి): వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా

మిగతా 2లో..



## ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12 వేలు

### భూమి లేని వ్యవసాయ కూలీలకు "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా"

- కుటుంబానికి ఏడాదికి రూ. 12 వేలు
- వ్యవసాయ భూములకే రైతుభరోసా
- ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం

భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం

వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ

జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం

మీడియా సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్,జనవరి4(ప్రజాజ్యోతి): తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహా యించారు. రాళ్లూ,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల

మిగతా 2లో..

## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

**ప్రాథమిక స్థాయివరకు తెలుగులోనే బోధన**

**తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు**

**సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే**

**ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి**

హైదరాబాద్,జనవరి4(ప్రజాజ్యోతి): మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన

మిగతా 12లో..



## పోలవరంతో భద్రాచలానికి ముప్పు

- ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం
- బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు
- అవసరమైతే గోదావరి బోర్డుకు ఫిర్యాదు
- ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,జనవరి4(ప్రజాజ్యోతి): పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపైనా ఈ బృందం అధ్యయనం చేయనుంది.





మిగతా 2లో..

## చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి

ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే

హైదరాబాద్,జనవరి4(ప్రజాజ్యోతి): చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్‌ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.



## కేటీఆర్‌పై పెట్టిన కేసు దేశంలోనే చెత్త కేసు

**ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,జనవరి4(ప్రజాజ్యోతి): ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ పైన పెట్టిన కేసు దేశంలోనే చెత్త కేసు అని ఆరోపించారు. ఆ కేసులో ఒక్క పైసా అవినీతి కూడా జరగలేదన్నారు. ఏసీబీ కేసు నమోదు చేయగానే ఈడీ నోటీసు ఇచ్చింది.. దీని వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని పేర్కొన్నారు. బేషరతుగా వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లక్షన్నర కోట్లు అప్పులు చేసి కొంత మంత్రులు

మిగతా 12లో..

## తమిళనాడులో ప్రారంభమైన జల్లికట్టు

పోటీల్లో పాల్గొననున్న 600పైగా ఎద్దులు

చెన్నై, జనవరి 4 (ప్రజాజ్యోతి): తమిళనాడులో సంప్రదాయ జల్లికట్టు క్రీడలు మొదలయ్యాయి. తమిళనాడులో పొంగల్ పండుగ సందర్భంగా ఏటా జనవరిలో జల్లికట్టు నిర్వహిస్తారు. పరుగెత్తే పశువులను పట్టుకుని నిలువరించేందుకు యువకులు ప్రయత్నిస్తారు. అలాగే గ్రౌండ్‌లో ఎద్దులను లొంగదీసుకుని వాటిపై ఆధిపత్యం చెలాయించేందుకు పోటీపడతారు. తాజాగా పుదుక్కోట్టై జిల్లాలో జల్లికట్టు క్రీడలు ఘనంగా

మిగతా 2లో..

## ప్రముఖ అణు శాస్త్రవేత్త డాక్టర్ రాజగోపాల చిదంబరం కన్నుమూత

ముంబై, జనవరి 4 (ప్రజాజ్యోతి): ప్రముఖ అణు శాస్త్రవేత్త డాక్టర్ రాజగోపాల చిదంబరం(88) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ముంబై జస్‌లోక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. రాజగోపాల చిదంబరం మృతి పట్ల శాస్త్రవేత్తలతో పాటు రాజకీయ ప్రముఖులు నివాళు

మిగతా 2లో..

## హైడ్రా గ్రీవెన్స్ ఏర్పాటు

హైడ్రా మరో కీలక నిర్ణయం

సమస్యలు పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్

ప్రతీ సోమవారం ఉండనున్న గ్రీవెన్స్

బుద్ధభవన్ వేదికగా వినతుల స్వీకరణ

హైదరాబాద్, జనవరి 4 (ప్రజాజ్యోతి): హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. జనవరి 6)నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్న 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరించనున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. హైడ్రా పీఎస్ ఏర్పాటుపై రేపు (ఆదివారం) అధికారికంగా ఉత్తర్వులు వెలువడే



మిగతా 2లో..

## ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిఆర్ఎస్ కుట్రలు

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,జనవరి4(ప్రజాజ్యోతి): ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు బిఆర్ఎస్ చేసిందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరి విషయంలో సిఎం రేవంత్ ఉదారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తానైతే క్షమించే వాడిని కాదన్నారు. ల్గ÷తు భరోసా పథకం ప్రారంభించడంలో తమ ప్రభుత్వం నిబద్ధత చూపుతుంటే,

మిగతా 12లో..

## కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్లీ వస్తాయి

- చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం
- ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది
- సిఎం చేతకాని తనం బయటపడుతోంది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు



హైదరాబాద్,జనవరి4(ప్రజాజ్యోతి): కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు.

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఎదురుదాడి రాజకీయాలు !

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు ఎదురుదాడి రాజకీయాలు తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో కూడా జగన్ ఇదే తరహాలో విమర్శలకు దిగుతున్నారు. అధికారం కోల్పోయిన జగన్, కెసిఆర్ ఇద్దరు కూడా ఇప్పుడు తమ అవినీతి బయటపడకుండా, కేసులు ముందుకు రాకుండా తంటాలు పడుతున్నారు. అయితే ఇవేవీ ఆగే సూచనలు కనిపించడం లేదు. ఈ లోపు ఈ ఫార్ములా కార్ రేస్ కేటిఆర్‌కు ఉచ్చు బిగిస్తోంది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణను అప్పులకుప్పగా చేసి పోయారు. అప్పులకు వడ్డీలు కట్టుకునే దుస్థితి ఇప్పుడు కాంగంరెస్‌కు చుట్టుకుంది. రైతుబంధు పేరుతో వేలకోట్లు దోచిపెట్టారు. ధరణి పేరుతో భూములన్నీ మాయం చేశారు. కాళేశ్వరంతో ప్రజాధనం వృధా చేశారు. ఇవన్నీ కూడా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు వాటిని వదిలి ఎదురుదాడి చేయడం, విమర్శలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. బిసిల గురించి కవిత తదితరులంతా గగ్గోలు పెడుతున్న తీరు ప్రజల్లో అసహ్యం కలిగిస్తోంది. పదేళ్ల పాలనలో సర్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ కుటుంబం ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తోంది. హాస్టళ్ల గురించి మాట్లాడు తున్నారు. హాస్టళ్లు బాగు చేసివుంటే ఇప్పుడే ఎందుకు సమస్యలు వచ్చి పడ్డాయో బిఆర్ఎస్ నేతలు చెప్పాలి. ప్రాజెక్టులను పూర్తి చేస్తే నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయో కెసిఆర్ కుటుంబం చెప్పాలి. ఇప్పటికే పార్టీలో ఉన్న అనేకమంది నేతలు ఇక లాభం లేదని పక్కచూపులు చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ప్రభుత్వానికి కూడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టే వీలు లేకుండా పోయింది. అసెంబ్లీలో కెటిఆర్, హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి పరువు పోగొట్టుకుంటున్నారు. గతంలో విపక్ష కాంగ్రెస్‌కు అసలు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నది మరచి పోయారు. ఇకపోతే ఇప్పుడు బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగ కాంగ్రెస్ బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు కొందరు జారుకున్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్చిస్తున్నారు. ఈ కార్ రేసింగ్‌లో ఇడి విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడు తున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగాలని కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా వచ్చిన అవకాశాన్ని కెసిఆర్ వదులుకున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ అని చెప్పేందుకు రైతుబంధు గురించి మాట్లాడుతున్నారు. కానీ అప్పనంగా ఖజానాను దోచిపెట్టి, అప్పులు చేసిన విషయాన్ని ఒపపుకోవడం లేదు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని కెసిఆర్ ఎన్నికల ముందు యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 8 ఎంపి స్థానాలు గెలుచుకున్నారు. బిఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే కాళేశ్వరం విచారణ సాగుతోంది. ఈ కార్ రేసింగ్‌లో ఇడి కూడా రంగంలోకి దిగింది. ఈ క్రమంలో గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నా.. ఆయన సైలెంట్‌గా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థియిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్దానికి తెర లేపాయి. ఎపిలో జగన్ ప్రభుత్వంలో బియ్యం కుంభకోణం కలకలం రేపుతోంది. పేదల బియ్యాన్ని అప్పనంగా బొక్కారు. అప్పులుచేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఇలాంటి నేతల కారణంగా ఆయా రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి.

## కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయి

మొదటిపేజీ తరువాయి..

ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మి ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

## ప్రీమియర్ ఎక్స్‌క్లూజివ్ పరిశ్రమలో పేలుడు

ఒకరి మృతి..మరొకరి పరిస్థతి విషమం
మృతుడు బచ్చన్నపేటకు చెందిన కనకయ్యగా గుర్తింపు
ఘటనాస్థలిని సందర్శించిన విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట,జనవరి4(ప్రజాజ్యోతి): యాదగిరిగుట్ట మండలంలోని ఓ పరిశ్రమలో పేలుడు సంభవించి ఒకరు మృతి చెందారు. పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్‌క్లూజివ్ పరిశ్రమలో ఈ పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన కనకయ్య అనే కార్మికుడు మృతి చెందాడు. మరో ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక ప్రకాష్ పరిస్థితి విషమంగా ఉంది. దీంతో ఆయన్ను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. యాజమాన్యం ఎమర్జెన్సీ సైరన్‌తో కార్మికులను అప్రమత్తం చేసింది. పలువురు క్షతగాత్రులను హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుప్రతులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరిశీలించారు. ప్రమాదం గురించి పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు. గత మూడేళ్ల వ్యవధిలో ఐదుగురు కార్మికులు చనిపోయారని.. కార్మికుల ప్రాణాలు పణంగా పెట్టి కంపెనీలు ధనార్జన చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెయ్యి మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలో అంబులెన్స్ కూడా లేదన్నారు. ప్రమాదాల నివారణపై యాజమాన్యంతో చర్చిస్తామని చెప్పారు. ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## హైడ్రా గ్రీవెన్స్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా మరో ముందడుగు వేసింది. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేందుకు హైడ్ర గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇకపై హైడ్రా గ్రీవెన్స్ ప్రతీ సోమవారం ఉండనున్నట్లు సమాచారం. దీంతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా సంక్రాంతికి ప్రారంభంకానుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇకపై హైడ్రాకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా సేవలను అందుబాటులో ఉంచనున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా గ్రీవెన్స్‌కు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొననున్నారు. బుద్ధభవన్‌లో జరగనున్న ఈ గ్రీవెన్స్‌లో ముఖ్యంగా నాలాలు, చెరువులు, ఇతర ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ఏవి వచ్చినా సరే న్యాయపరంగా ఇబ్బందులు కాకుంగా వారం నుంచి పది రోజుల్లోపు ఫిర్యాదుదారులు ఇచ్చిన కంప్లైంట్‌లను క్లియర్ చేసే విధంగా హైడ్రా ఓ ప్రణాళికను రూపొందించినట్లు తెలుస్తోంది. గత నెలలోనే హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభంకావాల్సి ఉంది. కొంత ఆలస్యమైనప్పటికీ కూడా హైడ్రా గ్రీవెన్స్‌తో పాటు హైడ్రా పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి రానుంది. డీఎస్పీ స్థాయి అధికారి, ఎస్పీ స్థాయి అధికారితో పాటు సీఐలు, ఎస్ఐలు కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు. చెరువుల ఆక్రమణలు, నాలాల కబ్జాలు, కుంటల కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదువేలకు పైగా ఫిర్యాదు వచ్చాయి. ఇందులో అత్యధికంగా నగర శివారుల ప్రాంతాలైన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల నుంచి ఎక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు సంబంధించి స్థానిక ఎమ్మార్వోలు, రెవెన్యూ సిబ్బంది గ్రీవెన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. వారు హాజరుకానిపక్షంలో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమాచారం ఇవ్వనున్నారు. మరోవైపు ఆక్రమణలపై హైడ్రా మరింత దూకుడుగా ముందుకు పోతోంది. ఇటీవల కాలంలో ఖాజాగూడ, మల్కాజ్‌గిరిలో ఆక్రమణలను హైడ్రా కూల్చివేసింది. హైడ్రా వద్దకు వస్తే తప్పకుండా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఫిర్యాదుదారుడు అనుకోవాలనే ఉద్దేశంతో హైడ్రా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ

మొదటిపేజీ తరువాయి..

తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలిమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

## పోలవరంతో భద్రాచలానికి ముప్పు

మొదటిపేజీ తరువాయి..

2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు.

నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు.

## ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12 వేలు



మొదటిపేజీ తరువాయి..

జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు.

టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

## ప్రపంచానికి వ్యాక్సిన్ అందించగలిగాం

మొదటిపేజీ తరువాయి..

సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, అందుకే విజయాలు సాధించగలుగుతున్నామని పేర్కొన్నారు. విజయానికి షార్ట్ కట్స్ ఉండవని.. కష్టపడితేనే ఫలితాలు ఉంటాయని అన్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలు హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ వేదికగా వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సుచిత్ర ఎల్ల మాట్లాడారు. 'నిన్నటి మహాసభలో సీఎం చంద్రబాబు మా గురించి ప్రస్తావించారు. ఆయన పిలుపుతోనే 1997లో యూఎస్ నుంచి హైదరాబాద్‌కు వచ్చాం. సాంకేతికత అప్పుడప్పుడే పరిచయం అవుతున్న కొత్తలో బయోటెక్ రంగంలోకి ప్రవేశించాం. భారత్‌లో 1990లో జనాభాకు తగ్గ వ్యాక్సిన్‌లు అందుబాటులో లేవు. అలాంటి సమయంలో సీఎం చంద్రబాబు ప్రోత్సాహంతో జీనోమ్ వ్యాలీలో వేసిన బీజంతో.. ప్రపంచానికి వ్యాక్సిన్‌లు అందిస్తున్నాం. వ్యాక్సిన్ మనం దిగుమతి చేసుకునే అవసరం లేకుండా.. ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. హైదరాబాద్ నుంచి ఎక్కువ శాతం వ్యాక్సిన్‌లు పంపుతున్నాం. అంతర్జాతీయ పేరెన్నికగల పరిశ్రమలు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. ప్రపంచానికి వ్యాక్సిన్ పంపే స్థాయిలో మనం ఉండాలని ప్రధాని మోదీ చెప్పారు. గత ఐదేళ్లలో ఆ లక్ష్యాన్ని చేరుకున్నాం. కరోనా సమయంలో 90 దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్ ఇవ్వగలిగాం. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు రాణిస్తున్నారు. దేశంలో మిగిలిన రంగాలతో పాటు బయోటెక్నాలజీలోనూ అగ్రగామిగా ఉన్నాం. యువత, భవిష్యత్ తరాల వారు ఏఐను అందిపుచ్చుకోవాలి. తెలుగు మహాసభలు నిర్వహించడం, పాల్గొనడం పండగలానే అనిపిస్తోంది' అని సుచిత్ర ఎల్ల అన్నారు.

## పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి సాయం

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల హాజరయ్యారు. 53,617 మెట్రిక్ టన్నుల సోయా సేకరించినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... వచ్చే ఐదేళ్లలో 4లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ విస్తరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. పసుపు, మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. రైతులకు పరిహారం చెల్లించేలా విత్తన చట్టసవరణ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కాగా తెలంగాణ కేబినెట్ సమావేశం శనివారం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ అయింది. రైతుభరోసా విధివిధానాలను కేబినెట్ ఖరారు చేసింది. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు.

## తమిళనాడులో ప్రారంభమైన జల్లికట్టు

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమయ్యాయి. తచ్చన్‌కురిచిలో జరిగిన ఈ జల్లికట్టు క్రీడలో తిరుచ్చి, దిండిగల్, మనప్పరై, పుదుక్కోట్టై, శివగంగై జిల్లాల నుంచి దాదాపు 600కి పైగా ఎద్దులు పాల్గొన్నాయి. సుమారు 300 మందికిపైగా యువకులు ఎద్దులను నిలవరించేందుకు పోటీపడ్డారు. జల్లికట్టు ఉత్సవం..! తమిళనాడు రాష్ట్రంలో ఇది అనాదిగా వస్తున్న ఆచారం..! ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా తమిళనాడులో జల్లికట్టు ఉత్సవం జరుపుకుంటారు. జల్లికట్టు అంటే ఎద్దులను, కోడెలను బెదరగొట్టి ఒక మార్గం గుండా గుంపులుగా వదిలిపెడుతారు. గుంపులుగా పరుగులు తీస్తున్న ఎద్దులను యువకులు లొంగిదీసే ప్రయత్నం చేస్తారు. అలా లొంగదీసిన వ్యక్తిని విజేతగా ప్రకటిస్తారు. జనవరి నుంచి మే 31 మధ్య సాధారణంగా 120కిపైగా జల్లికట్టు ఈవెంట్‌లు నిర్వహిస్తారు. ఈ సంప్రదాయ ఎద్దుల క్రీడలను చూసేందుకు తమిళనాడు వ్యాప్తంగానే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి ప్రజలు తరలివస్తుంటారు.

## ప్రముఖ అణు శాస్త్రవేత్త డాక్టర్ రాజగోపాల చిదంబరం కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

లర్పిస్తున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నారు. అణు శాస్త్రవేత్తగా తన కెరీర్‌ను చిదంబరం ప్రారంభించారు. పొఖ్రాన్-1(1975), పొఖ్రాన్-2(1998) అణు పరీక్షల్లో రాజగోపాల చిదంబరం కీలకపాత్ర పోషించారు. అణుశక్తి కమిషన్‌కు ఛైర్మన్‌గా సేవలందించారు. రాజగోపాలకు 1999లో పద్మవిభూషణ్, 1975లో పద్మశ్రీ పురస్కారాలు వరించాయి. భారత ప్రభుత్వానికి శాస్త్రీయ సలహాదారుగా పని చేశారు. బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్‌గా పని చేశారు. అటామిక్ ఎనర్జీ కమిషన్ ఛైర్మన్‌గా సేవలందించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ సెక్రటరీగా విధులు నిర్వర్తించారు. 1994-95 మధ్య కాలంలో ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ గవర్నర్ల బోర్డుకు ఛైర్మన్‌గా వ్యవహరించారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**బెజ్జూర్ జనవరి 4( ప్రజా జ్యోతి):**
మండలంలోని ఎటిగూడా గ్రామ సమీపంలో శనివారం అంబులెన్స్ ద్విచక్ర వాహనం



ఎదురెదురుగా డీ కొట్టడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారువెంటనే 108 లో ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## మంత్రి హామీతో సమ్మె విరమించిన సిఆర్ టిలు

**వాంకిడి, జనవరి 04( ప్రజా జ్యోతి )**
వాంకిడి మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లు( సి ఆర్ టీ )మంత్రి సీతక్క హామీతో సమ్మె విరమించారు. 20 రోజులుగా సమ్మె చేస్తున్న సి ఆర్ టి ల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి సీతక్క హామీ ఇవ్వడంతో





శనివారం నుండి విధుల్లో చేరనున్నారు, ఉద్యోగ క్రమబద్ధీకరణ, మినిమమ్ టైం స్కేల్, మినహా మిగతా డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది, ప్రతి నెల ఐదవ తేదీలోగా, మహిళ టీచర్లకు 108 రోజుల ప్రసూతి సెలవులు, డెత్ బెనిఫిట్ మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని సి ఆర్ టి లు తెలిపారు. నేటినుండి సమ్మె విరమిస్తున్నామని సి ఆర్ టి లు బి తిరుపతి, దివ్య, నవనీత్, శంకర్, స్వప్న, తదితరులు తెలిపారు.

## చింతగూడ ఎఫ్ఎస్ఓ సస్పెండ్

**జన్నారం జనవరి 4 ( ప్రజా జ్యోతి న్యూస్):**
జన్నారం మండలంలోని చింతగూడ అటవీశాఖ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మధుకర్ను అటవీ శాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారని ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు. ఈ మేరకు కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. విధులలో నిర్లక్ష్యం వహించడంతో మధుకర్ను సస్పెండ్ చేయడం జరిగిందని ఇంఛార్జ్ ఎస్ఆర్ఆ సుష్మారావు వివరించారు.



## జన్నారం మార్కెట్ కమిటీ సభ్యుల నియామకం

**జన్నారం జనవరి 4 (ప్రజా జ్యోతి న్యూస్):**
జన్నారం మార్కెట్ కమిటీకి ప్రభుత్వం నూతన పాలక మండలి సభ్యులను నియమించింది. మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా ధర్మారం గ్రామానికి చెందిన దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ ఛైర్మన్



గా ఫసివుల్లాతో పాటు మరో 12 మందిని డైరెక్టర్లుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఎమ్మెల్యే బొజ్జు ఆదివారం మార్కెట్ కమిటీ ఆవరణలో వారితో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

## ఖాన్ ఖయే సుఫియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఖాజా గరీబ్ నావాజ్ సందల్

**బెల్లంపల్లి, జనవరి 04(ప్రజాజ్యోతి)**
మంచిర్యాల జిల్లా బీ బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం లో పెగడపల్లి రోడ్ లో ఖాన్ ఖయే సుఫియా దర్బార్ లో అజ్మీర్ ఖాజా గరీబ్ నావాజ్ సందల్ మహోత్సవం ఖాన్ ఖయే సుఫియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో తేది 6 సోమవారం నాడు ఉదయం ఫాతియా ఖాని మరియు జికర్, తర్వాత కావాలి ప్రోగ్రామ్ మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుంది కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొవాలని పిలుపునిచ్చారు ఈసందర్భంగా ఖాన్ కాయే సుఫియా దర్బార్ పూజారి మరియు సొసైటీ అధ్యక్షులు సుఫీ సమీ ఖాద్రి మాట్లాడుతూ కులాలకు, మతాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు మహా అన్నదానం లో పాల్గొవాలని అన్నారు మరియు ముస్లిం అనాధ పిల్లల కోసం మొథెర్స్ పనులు ప్రారంభం అయినాయి కాబట్టి మీ మంచి మనస్సు మీకు తోచినంత సహాయం మరోయు మెటీరియల్ సహాయం చేయగలరు సహాయం చేసేవారు కమిటీ ని సంప్రదించగలరు అని అన్నారు కోశాధికారి రషీద్ ఫోన్ నెంబర్ 9347887811సంప్రదించండి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలనీ కమిటీ మెంబెర్స్ పిలుపునిచ్చారు.



## కోర్టు విధులు నిర్వర్తించే పోలీసుల బాధ్యత కీలకం: రామగుండం పోలీస్ కమిషనర్

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 4 : ప్రజా జ్యోతి**
కోర్టు విధులు నిర్వర్తించే పోలీసుల బాధ్యత అత్యంత





కీలకమైనదని రామగుండం కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కోర్టు డ్యూటీ అధికారులు, కోర్టు లైసెన్స్ అధికారులతో సమీక్ష సమావేశం లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులలో అండర్ ట్రయల్ ఖైదీలను జైలు నుండి పోలీస్ ఎస్కార్ట్ ద్వారా జాగ్రత్తలు తీసుకొని జైల్ అధికారులకు, కోర్టులకు ప్రవేశపెట్టడం కోర్టు డ్యూటీ పోలీసుల బాధ్యత కీలకమైంది అన్నారు. అదేవిధంగా నీరసులకు శిక్ష పడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగే విధంగా చూడాలని సూచనలు చేశారు. నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులకు అవగాహన కల్పించి బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ప్రతి కేసులో పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిబంధనల ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపరచాలని సూచించారు. పెండింగ్ పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని అంతేకాకుండా నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖ పడతాయి అన్నారు. కేసులు విచారణ అనంతరం నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా కన్విక్షన్ రేటును పెంచాలన్నారు. కోర్టు లో ఎఫ్ ఐ ఆర్ లను సకాలంలో అందించి కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు లో డిపాజిట్ చేయాలని సూచించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేయాలన్నారు. నేరస్తులకు వారెంట్ సామాన్లు సత్వరమే ఎగ్జిక్యూటివ్ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు తెలియజేయాలని అన్నారు. కేసుల ట్రావెల్స్ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. కోర్టు పెండింగ్ ట్రియల్ కేసులు వారెంట్ స్ సమాన్లు సి.సి.టి.యన్. యస్ లో (కోర్టు మానిటరింగ్ సిస్టం) లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబీకులకు నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి విధులు బాధ్యతగా నిర్వర్తించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీ.సీ.పీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి రాఘవేంద్రరావు, ఎ.సి.పి ప్రతాప్, సురేంద్ర, లీగల్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల కోర్టు డ్యూటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

### రామగుండం కమిషనర్ శ్రీనివాస్

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 4: ప్రజా జ్యోతి**
ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు రామగుండం



కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శనివారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర రహదారులపై నిర్ణీత వేగానికి వందనాలు తూచా తప్పకుండా పాటించాలని ఇందుకోసం సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రహదారులపై ప్రతిరోజు నిఘ ఉంచుతూ అధిక వేగంతో వెళ్లే వాహనాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం రామగుండం కమిషనరేట్ లో మూడు స్పీడ్ గన్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2460 కేసులు జరిమానా 25.46.100 పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ పరిధిలో



2460 లతోపాటు జరిమానా రూ 15.57.675లు మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3082 కేసులు, జరిమానా లు రూ.31.73.670 నమోదు వివరాలను వెల్లడించారు. ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమిషనరేట్ వ్యాప్తంగా నిత్యం ప్రమాదాలు జరిగే 53 ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా పోలీస్ ఆధ్వర్యంలో పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధిక వేగంతో వెళ్లే వాహనాలను స్పీడ్ గన్స్ ద్వారా గుర్తించి 7047 కేసులు రూ.72.77.445 లక్షల జరిమానా విధించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటు చేసి హైవేలు రద్దీగా ఉండే రాష్ట్ర రహదారులపై కూడా స్పీడ్ గన్స్ ద్వారా వాహనాల వేగాన్ని అదుపులో తీసుకున్నట్లు వెల్లడించారు. వాహనదారులు అతివేగాన్ని అదుపులో ఉంచుకొని ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు అంతేకాకుండా వాహనదారులకు ప్రతి చోట అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట వేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయస్థాయి సేపక్ తాక్రా పోటీలకు విద్యా భారతి పాఠశాల విద్యార్థిని

**బెల్లంపల్లి,జనవరి 04(ప్రజాజ్యోతి):**
మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం విద్యా భారతి పాఠశాల విద్యార్థిని ఈనెల 10 నుంచి 14 తారీకు వరకు జరగనున్న



జాతీయస్థాయి సెపక్ తక్రా క్రీడా పోటీలకు మండల కేంద్రంలోని శ్రీ స్ఫూర్తి కారుణ్య ఎన్నికైనట్లు పాఠశాల డైరెక్టర్ సురభి శరత్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థి ని అభినందించి 5000 రూపాయల నగదు బహుమతిగా ఇవ్వడం జరిగింది , ఈ కార్యక్రమములో విద్యార్థి తల్లితండ్రులు , ప్రిన్సిపల్ సరోజిని, వ్యాయమ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## శ్రీ అక్క కొండ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయం నూతన కమిటీ

**కడెం, జనవరి 4 (ప్రజా జ్యోతి):**
శ్రీ అక్క కొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన నూతన కమిటీ కార్యవర్గం ను కరారు చేశారు. దిల్దార్ నగర్, ఎలగడప, సారంగాపూర్, గ్రామాల నుండి



ఈ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా అ ధ్యక్షులుగా కొప్పుల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా అత్కాపురం ఆంజనేయులు, ప్రధాన కార్య దర్శిగా తుడిశెట్టి లక్ష్మీరాజం, కోశాధికారిగా మార్కపు లక్ష్మణ్, లతో పాటు 30 మంది స భ్యులతో కమిటీని ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమం లో దే వస్థాన పూజారులు వంశీ శ్రీనివాస్, జగ్గారావు, దేవస్థానం మాజీ అధ్యక్షులు రాజా రమేష్ గౌడ్, కోల శ్రీనివాస్, నర్సింగ్, రమేష్, మేకల రాజారెడ్డి, దాడి శెట్టి శ్రీనివాస్, బయటి పల్లి న ర్సయ్య, కుమ్మరి రమేష్, ఆర్మూర్ గంగాధర్,రాజు కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నా రు.

## ప్రజలందరి భాగస్వామ్యంతో నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేద్దాం

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అర్బన్, జనవరి 04( ప్రజాజ్యోతి ):**
నిర్మల్ ఉత్సవాలను ప్రజలందరి భాగస్వామ్యంతో విజయవంతం



చేద్దామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి నిర్మల్ ఉత్సవాల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. స్టాళ్ళు, వేదిక, మరుగుదొడ్లు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నూతన సంవత్సరంలో నూతనంగా నిర్వహిస్తున్న నిర్మల్ ఉత్సవాలను ప్రజలందరి భాగస్వామ్యంతో విజయవంతం చేద్దామని అన్నారు. రేపటి నుండి (ఆదివారం) ఈ నెల 7 వ తేదీ వరకు మూడు రోజుల పాటు స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో నిర్వహించనున్న నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేసేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో నిర్మల్ ఉత్సవాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎన్టీఆర్ స్టేడియంలో వేరువేరుగా ప్రవేశము, నిష్క్రమనం ఏర్పాట్లు చేయాలనీ వాహనాల పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. షీ టీమ్ ఏర్పాటు చేయాలనీ, ప్రజలకు ఇబ్బందులు



తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లను చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిర్మల్ ఉత్సవాలను సీసీ కెమెరాల నిఘాలో పర్యవేక్షించాలన్నారు. విద్యుత్, ఫైర్ సిబ్బంది నిరంతరం అప్రమంతంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. త్రాగునీరు ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. నిరంతరం కార్యక్రమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నిర్మల్ ఉత్సవాలు, ఐ లవ్ నిర్మల్ వంటి సెల్ఫీ పాయింట్ లను ఏర్పాటు చేయాలనీ అన్నారు. శాఖల వారీగా అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించే ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి, ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఈఓ పి. రామారావు ఆర్ అండ్ బి ఈ ఈ అశోక్ కుమార్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రేపు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా పార్లమెంటరీ సమావేశం

### డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు


**నిర్మల్ టౌన్ డిసెంబర్,4(ప్రజాజ్యోతి):**



రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు.రేపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్లమెంటరీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్చార్జి దీపాదాస్ మున్షి, పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ హాజరవుతారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలపై విశ్లేషణ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ ఉంటుందని తెలిపారు

## రహదారుల భద్రత మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలి..

**నిర్మల్ అర్బన్ జనవరి 4 (ప్రజా జ్యోతి)**
రహదారుల భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాదు నుంచి రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రవాణా శాఖ అధికారులతో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లు, ఎస్పీలు, రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రహదారుల భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా ప్రజలందరికీ రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థి దశ నుంచే అవగహణ కలిగి ఉండేలా పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలన్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంబవించే ప్రదేశాలను గుర్తించి, తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో విద్యార్థులచే అవగహణ ర్యాలీలు చేపట్టాలని తెలిపారు. అనుకోని విధంగా ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం నివారించేందుకై ఆసుపత్రులకు, అంబులెన్సులకు మధ్య ప్రత్యేక లింకేజీని ఏర్పాటు చేయాలని తెలిపారు. మాసోత్సవాలకే పరిమితం కాకుండా, నిరంతరం ఈ కార్యక్రమాలను కొనసాగించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫిరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో రహదారి భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రదేశాల్లో హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని విద్యాసంస్థల్లో అవగహన కార్యక్రమాలు నిర్వహించి, గ్రామాల్లో ర్యాలీలు చేపట్టాలని తెలిపారు. పోలీసు, రవాణా శాఖల అధికారుల సమన్వయంతో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించాలని ఆదేశించారు. ప్రతీ ఒక్క వాహన దారునికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. తరుచూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా అవగహన కల్పించాలన్నారు. ఆటో, లారీ తదితర వాహనాల సంఘాల వారితో సమావేశాలు నిర్వహించి ప్రతీ వాహర చోదకుడు రోడ్డు భద్రతా నియమాలను పాటించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. రోడ్లకు మరమ్మత్తులు జరుగుతున్న ప్రదేశాలు, ఇరుకు రోడ్ల వంటి ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ వాహనానికి వాహన భీమా కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జానకి షర్మిళ, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, అదనపు ఎస్పీ ఉపేంద్రా రెడ్డి, ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేందర్, డీఈఓ పి. రామారావు, డిఎంహెచ్ఓ రాజేందర్, నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## విద్యానగర్ లో మురుగునీరు నిల్వకుండా చర్యలు

-త్వరలోనే శాశ్వత పరిష్కారం 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి

**జడ్చర్ల : డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి) :**
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు విద్యానగర్ కాలనీలో డ్రైనేజీ మురుగునీరు రోడ్లపైకి, ఇండ్ల మధ్యన పేరుకు పోతుందని కాలనీవాసులు సమస్యను కౌన్సిలర్ దృష్టికి



తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి మురుగునీరు రోడ్లపై, ఇండ్ల మధ్య నిల్వకుండా జెసిబి సాయంతో తాత్కాలిక డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేసి పరిష్కారం చూపారు. త్వరలోనే మునిసిపాలిటీలో చర్చించి డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఈ సందర్భంగా కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కౌన్సిలర్ వెంట లింగం, బుద్ధ, షఫీక్, మున్సిపల్ సిబ్బంది బసిత్ సుధీర్ ,రాము తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ,డిఎస్పి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జనవరి04:**





నూతన సంవత్సరం 2025 సందర్భంగా శనివారం జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్, డీఎస్పీ ఎన్ లింగయ్య లు కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పోలీసు శాఖ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జిల్లాలో పోలీస్ శాఖ పనితీరు బాగుందని, అదే ఉత్సాహంతో ముమ్ముందు మరింత బాగా పని చేసి జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ జిల్లా అభివృద్ధి కి తోడ్పడాలని ఆమె సూచించారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పాటించేలా చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి04:**
నారాయణపేట జిల్లాలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా



కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఈనెల ఒకటి నుండి 31 వరకు జరిగే రోడ్డు భద్రత వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్. టి. ఓ.మేఘా గాంధీ, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ అండ్ బి డిఈ రాములు, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, డీఎంహెచ్వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డి. పి. ఆర్. ఓ. రషీద్ డి. ఈ. ఓ.అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభు తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న సినీనటి,శ్రీ హరి సతీమణి డిస్కో శాంతి

**గద్వాల/మల్దకల్ జనవరి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్



మండల కేంద్రంలో వెలసిన శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రముఖ సినీ నటుడు కీర్తిశేషులు శ్రీహరి సతీమణి డిస్కో శాంతి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమెకు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు స్వామివారి శేష వస్త్రం,చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా దేవాలయ అన్నదానానికి రూ.5016 లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ రెడ్డి,చంద్రశేఖర రావు,రేపల్లె కేశవర్ధన్ రెడ్డి,సవారన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పురపాలక శాఖ కమిషనర్ ను కలిసిన... మున్సిపల్ చైర్మన్ మనోరమ వెంకటేష్

**అలంపూర్,జనవరి 04(ప్రజా జ్యోతి):** రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్ డాక్టర్ టి.కే.శ్రీదేవిని జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా అల్లంపూర్ మున్సిపల్ చైర్మన్ మనోరమ వెంకటేష్ శనివారం హైదరాబాదులోని సిడిఎంఎ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. అలంపూర్ మున్సిపాలిటీలో ఉన్న సమస్యల గురించి కమిషనర్ కు వివరించినట్లు చైర్మన్ తెలిపారు. ప్రధానంగా పెండింగ్ బిల్లులు,మున్సిపల్ కార్మికులను(దినసరి వేతన కార్మికులు) ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ విషయంపై గత నాలుగు సంవత్సరాలుగా కోరుతున్నట్లు తెలిపారు.ఇదే విషయం పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు చైర్మన్ తెలిపారు.పెండింగ్ లో ఉన్న పనులకు నిధులను మంజూరు చేసి అలంపూర్ అభివృద్ధికి తోడ్పాడతానని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.అందుకు చైర్ పర్సన్ సిడిఎంఎ డాక్టర్ టి.కే శ్రీదేవికి కృతజ్ఞతలు తెలిపారు.



## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు:రాష్ట్ర బీసి,రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్

రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రొడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ
గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి
రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి04:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.
శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ....గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాలపై వేడుకలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు.పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు.ఆర్%డ% బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు.రవాణా శాఖ, పోలీస్ శాఖ,విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు.భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా



ప్రాణాలు కోల్పోతున్నామని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు.రోడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టేలా చూస్తామని తెలిపారు.రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని,ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని సూచించారు.రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు.
రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు.రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. వీసీలో రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ.. జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు,పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలో ఒక ప్రణాళిక ఉండాలని, దీని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ జోన్ ఏరియా గుర్తించాలని,అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.
ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్గి ఉండాలన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు.రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు,జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఎస్పీ యోగేష్ గౌతమ్,ఆర్టీవో మేఘా గాంధీ, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, అర్అండ్ బి డి.ఈ రాములు,ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జనవరి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని,ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించాలని జిల్లా



కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని,దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాలపై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పాఠశాలలు,జూనియర్ కళాశాలల విద్యార్థులకు రొడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ %డ% బీ,పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు.రవాణా శాఖ, పోలీస్ శాఖ,విద్యాశాఖ,రొడ్డు భవనాలు,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు.రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని,ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని,స్థానిక మంత్రులు,ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని,ద్విచక్ర వాహన దారులు



హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని అన్నారు.రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని,వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని,ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి మాసంతం వరకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు వారి ప్రాణాలను రక్షించేందుకు తక్షణం చర్యలు చేపట్టే విధంగా ఒక ప్రణాళిక ఉండాలని అన్నారు.జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి,ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియాలను గుర్తించి,అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.
ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.రోడ్లు భవనాల శాఖ,పంచాయతీ రోడ్లు,జాతీయ రహదారుల్లో అవసరమైన స్థలాలలో సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ శ్రీనివాసరావు, రోడ్లు భవనాల శాఖ ఈ ఈ ప్రగతి, ఏపీ డి నర్సింలు, రవాణా శాఖ,విద్యాశాఖ సహాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులను సన్మానించిన దేవాలయ చైర్మన్

**గద్వాల జనవరి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం మండలానికి



చెందిన వివిధ దినపత్రిక విలేకరులను దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు దేవుడి చిత్రపటం,శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు దేవాలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీతారాంరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సవారన్న , చంద్రశేఖర రావు,బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**గద్వాల జనవరి04(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి



దేవాలయాన్ని అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు శనివారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, దేవాలయంలో అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి శేష వస్త్రం చిత్రపటాన్ని చరిత్ర పుస్తకం బహుకరించారు.ఈ సందర్భంగా దేవాలయ చరిత్రను అర్చకులు ఎమ్మెల్యేకు వినిపించి వివరించారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలి

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
రోడ్డు భద్రత నియమాలను జిల్లాలో పక్కగా అమలు చేస్తాం
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ జనవరి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**
ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించేలా అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లాల కలెక్టర్లని ఎస్పీలని, రవాణాశాఖ అధికారులను మంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. అంతకుముందు హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు రవాణా అధికారులతో రోడ్డు భద్రతా పరిరక్షణపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించగా. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ. కొత్త సంవత్సరం ఒకటి జనవరి 2025 నుండి ఈనెల 31 వరకు నెల రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామని కలెక్టర్ బాదావత్ సంతోష్ మంత్రికి, తెలిపారు. ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించటం రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచడం పాఠశాలలు కళాశాలలో దీనిపై పిల్లలకు పలు పోటీలు నిర్వహించి, జిల్లాలో పౌరులు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించేలా అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా చేర్పడతామని మంత్రికి, కలెక్టర్ తెలియజేశారు.
అలాగే ముఖ్య కూడలిలో రోడ్డు ప్రమాద నివారణ పై ప్రదర్శనలు నిర్వహించడం ,సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాల వరకు ప్రచార యాత్రలు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా చేస్తామని మంత్రికి, కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు.



## రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటాలి

**మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్**

**నాగర్ కర్నూల్ జనవరి 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ఈనెల 4 తేదీ నుండి హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి





మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ కోరారు.జిల్లా నుండి 20 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.30 సంవత్సరాల నుండి 90 సంవత్సరాల పైబడిన విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారని అన్నారు. ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రుణమాఫీ, రైతు భరోసా నిధులు వెంటనే చెల్లించాలి

**వామపక్ష పార్టీల నాయకుల డిమాండ్**



**తొర్రూరు, జనవరి 4 ( ప్రజా జ్యోతి )** ఎన్నో ఆశలతో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తారని తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మి, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చి సంవత్సరకాలం గడిచిన, ఎన్నికలలో ఇచ్చినా వాగ్దానాలను అమలు చేయలేక పోయిందని సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐఎంల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు ఎం అశోక్ అన్నారు. శనివారం తొర్రూర్ విశ్రాంతి భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు పూర్తిగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, నవంబరు 30వ తారీకు నాడు మహబూబ్ నగర్ జిల్లాలో రైతు పండగ పేరున పెట్టిన బహిరంగ సభలో, రెండు లక్షల లోపు ఉన్న రైతులందరికీ మాఫీ చేస్తున్నామని ప్రకటించి నేటికీ 35 రోజులు అయినా గాని, ఇంతవరకు బ్యాంకులలో రైతుల ఖాతాలలో రుణమాఫీ పైసలు జామ కాలేదు.
దీనితో రైతులు కొత్త పంట రుణాలు తీసుకోవాలా? వద్దా? అనే మీమాంసలో రుణాలను రీ షెడ్యూల్ చేయక, మిత్తి భారం రైతుల మీద పడుతున్నది. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రుణమాఫీ దాదాపు 40 శాతం మంది రైతులకు కూడా కాలేదు .రెండు లక్షలకు పైగా ఉన్న రుణాల మాఫీ కూడా ఊసే ఎత్తట్లేదు. ముఖ్యమంత్రి, మంత్రులు. దీనివల్ల ప్రభుత్వం మీద ఆశలు పెట్టుకున్న ప్రజలు అగమ్య గోచరంలో రైతాంగం ఇవాళ కొట్టుమిట్టాడుతూ ఉన్నది. ఇదే కాకుండా వృద్ధులకు ఇచ్చే ఆసరా పింఛన్లను కూడా 4000 రూపాయలకు పెంపు, వాగ్దాన ఇచ్చిన, ఇంతవరకు దాని మాటే ఎత్తడం లేదు. ఈ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను సంపూర్ణంగా అమలు చేయకుండా, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తున్నామని ప్రభుత్వం, ప్రకటనలు ఉపముఖ్యమంత్రితో సహా ప్రకటనలు జారీ చేస్తున్నారు. అన్ని వివరాలు ఉన్న రైతులను రైతు భరోసా కోసం కొత్తగా దరఖాస్తు పెట్టుకోవాలని విస్తృతంగా మీడియాలలో ప్రచారం చేస్తూ,ఎటువంటి సమాచారం లేని వ్యవసాయ కూలీలకు,12 వేల రూపాయల సంక్రాంతి పండగ కు ఇస్తున్నామని ఏ విధంగా ప్రకటిస్తున్నారో ప్రభుత్వ పెద్దలకే తెలియాలన్నారు .మహిళలకు ఫ్రీ బస్సు తప్ప, ఈ ప్రభుత్వం అమలు చేశామని చెప్పే పథకాలు ఏ ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు కాక, తెలంగాణ ప్రజలు ఏమి చేయాలో తెలియలేని తెలియని స్థితిలో ప్రజలు ఉన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం అమలు చేసే విషయాలను మాత్రమే ప్రకటనలు చేసి, వాటిని సంపూర్ణంగా అమలు చేయాలని, దరఖాస్తుల పేరుమీద, సర్వేల పేరు మీద, కాలయాపన చేస్తూ రైతులను , తెలంగాణ ప్రజలను మోసం చేయొద్దని మేము వామపక్ష పార్టీలుగా సిపిఐ ,సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.
రైతు భరోసా కు దరఖాస్తుల పేరిట వస్తున్న వార్తలను ఖండిస్తూ, వెంటనే రైతు భరోసా నిధులు అందరి రైతులకు, వ్యవసాయం చేసే భూములు అన్నిటికీ ఇవ్వాలని, రైతు రుణ మాఫీ వెంటనే అందరి రైతులకు నిధులు రైతుల ఖాతాలో జమ చేయాలని, ఈ డిమాండ్ పై జనవరి 6న ఉదయం 11 గంటలకు సిపిఐ, సిపిఐఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన పార్టీలు మరియు రైతు సంఘాల ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రం లో ధర్నా రాస్తారోకో నిర్వహిస్తున్నామని ప్రకటించినారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ఏ వాగ్దానాలు ఇచ్చారో ఆ వాగ్దానలను సంపూర్ణంగా అమలు చేసి, తెలంగాణ రైతులను ఆదుకోవాలని, అమలు చేయలేని మాటలను పేపర్ ప్రకటనల ద్వారా ప్రకటనలు చేస్తూ ప్రజలని మోసం చేయొద్దని, డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ బిక్షపతి ,సిపిఐ(ఎంఎల్ ) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్ , సిపిఐ మం డల కార్యదర్శి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం హైస్కూల్లో వెజిటబుల్స్ డే వేడుకలు




**గణపురం ప్రజాజ్యోతి జనవరి 04** గణపురం (ము)స్థానిక ప్రాంతీయ శాఖాహార అభ్యాసాల యొక్క వాంఛనీయత మరియు ప్రయోజనాలను ప్రోత్సహించడానికి పాఠశాలల్లో వెజిటబుల్స్ డే నిర్వహిస్తారు అందులో భాగంగా చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ నందు కూరగాయల పోషక విలువల గురించి రైమ్స్ స్పీచ్ వెజిటబుల్ వేషధారణలు మరియు టేబుల్ పై ఉంచిన వివిధ రకాల కూరగాయల రంగు ఆకారం గుర్తింపు వంటి పలు కార్యక్రమాలు విద్యార్థులచే చేయించారు ప్రీ ప్రైమరీ టీచర్లు శాఖాహారం యొక్క ప్రాముఖ్యతను రైతుల నుండి లభించే వివిధ రకాల కూరగాయలు తినడం వల్ల రోగనిరోధక శక్తితో పాటు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎలా సహాయపడతాయో తెలుసుకోవడానికి ఇది ఫలవంతమైన రోజుగా భావించాలి అని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్, పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి గ్యాదంగి రమాదేవి సిలువేరు శ్రీనివాస్ ప్రిన్సిపాల్ మధుకర్ ప్రీ ప్రైమరీ టీచర్లు లక్ష్మి శ్రీలత ఝాన్సీ హీన మౌనిక శ్వేత వనజ దివ్య శ్రావణి దీప్తి ఉషశ్రీ యాకేష్ తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మల్లూరుహేమాచల క్షేత్రం హుండీ లెక్కింపు పూర్తి!

*** ఎనిమిది హుండీల ద్వారా సమకూరిన రూ7,37,539లు!!**



**మంగపేట, జనవరి04 (ప్రజా జ్యోతి ):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని అతి ప్రాచీన,పురాతన,చారిత్రక నేపథ్యం కలిగినమల్లూరు హేమాచల శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం కు చెందిన హుండీలలెక్కింపుశనివారం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ పరకాల శాఖ పరిశీలకులు ఎన్. కవితఆలయ కార్యనిర్వహణాధికారి శ్రవణపు సత్యనారాయణ ఆధ్వర్యంలోఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఎనిమిది హుండీలలెక్కింపుద్వారా మొత్తం రూ,7,37,539 రూపాయలు,యుఎస్ఎ కరెన్సీ33 డాలర్లు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈ.ఓ సత్యనారాయణ తెలిపారు. దేవస్థానం ఆలయ ప్రాంగణంలో అధికారులు, అర్చకులు,సిబ్బంది, మణుగూరు సేవ సమితి, బృందం,పాత్రికేయుల సమక్షంలో గర్భగుడి వద్ద ఉన్న మూడు, పంచ ముఖ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న ఒకహుండీ, దైత అమ్మ వారి వద్ద ఉన్న ఒకహుండీ,వేణుగోపాలస్వామివద్ద ఉన్న ఒక హుండీ,చింతామణి వద్ద ఉన్న ఒకటి, రమ సత్యనారాయణ స్వామి వద్ద ఒకటి మొత్తం ఐదు చోట్ల ఉన్న ఎనిమిది హుండీలలెక్కింపు పూర్తిస్థాయిలో జరుపగా,ఈ ఆదాయం వచ్చినట్లు ఆయన వెల్లడించారు.కాగా ఆగస్టు30 వతేదీ 2024 నుంచి జవవరి 03 వతేదీ 2025 వరకు నాలుగు నెలల తర్వాత సదరుహుండీలలెక్కింపుజరిపినట్లు ఈ.ఓపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నేతాని సీతారాములు ,ఆలయ అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు,ముక్కమల రాజశేఖర శర్మ,పవన్ కుమార శర్మ,మురళీకృష్ణ మాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్మితే కఠినచర్యలు

***సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్**



**మరిపెడ,జనవరి04(ప్రజాజ్యోతి)** గాలిపటాలు ఎగురవేసేందుకు చైనా మాంజాను విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ హెచ్చరించారు.
మరిపెడ మండల కేంద్రంలో వివిధ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. దుకాణదారులతో మాట్లాడుతూ చైనా మాంజా వల్ల మనుషులకు, పక్షులకు, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ఈ విషయం దృష్టిలో పెట్టుకొని చైనా మాంజా విక్రయిస్తూ పట్టుబడితే ఐదేళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ తో సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ , పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుక డంప్.. సీజ్ చేసిన అధికారులు

**మరిపెడ,జనవరి04(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అజ్మీర తండా గ్రామపంచాయతీ శివారు ఆనుకట్ట తండాలో అక్రమంగా నిల్వ చేసిన 115 ట్రక్కుల ఇసుక డంప్ ను శనివారం మరిపెడ తహసిల్దార్ సైదులు, మరిపెడ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ కలసి ఇసుక డంపునుసీజ్ చేశారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ... అనుమతులు లేకుండా ఇసుక విక్రయించినా, నిల్వ చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ సత్తా చాటాలి



యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడునరేందర్

**మంగపేట, డిసెంబర్04(ప్రజా జ్యోతి ):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ సత్తా చాటాలి అని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడునరేందర్ అన్నారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం శనివారం మంగపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. నరేందర్ మాట్లాతు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అదేశాల మేరకు , ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ ధనసరి సూర్య , ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ ఆధ్వర్యంలో సమిష్టిగా కృషి చేసి స్థానిక సంస్థల్లో మన సత్తా చాటాలి అని కోరారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ ప్రతి ఒక్కరికి అండగ నిలవడం చాలా సంతోషకారమని అన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీస్కొస్తున్న ప్రతి ఒక్క పథకానికి ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని అన్నారు. మంత్రి సీతక్క నెత్రుత్వంలో అటు రాష్ట్రములో ఇటు జిల్లాలో అభివృద్ధి కి నిలువెత్తు నిదర్శనముగా కనపడుతుంది అని అన్నారు అన్ని వర్గాల ప్రజల కళ్ళలో సంతోషం చూస్తున్నామని కొనియాడారు. రానున్న స్థానిక ఎన్నికల్లో యువత ముందు ఉండి మండలములోన్ని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ చాత్తా చాటాలని ఆయన అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గొప్ప గొప్ప పనులు చాలు ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూడ్డానికి అని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న గొప్ప గొప్ప కార్యక్రమాలని గడప గడపకి చేర్చడములో యువత గా మనమంతా కీలక పాత్ర వహించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల గౌరవ అధ్యక్షులు భాను చందర్,పార్లమెంట్ లెవల్ సోషల్ మీడియ కో-ఆర్డినెటర్ మనివర్మ,ఉపాధ్యక్షులు కుర్సం రమేష్,ప్రధాన కార్యదర్శులు చెట్టుపల్లి ముకుందాం,బాడీశ ఆదినారాయణ, సీనియర్ యూత్ నాయకులు కప్ప ముకుందాం, నాగార్జున,శేఖర్,ఎడ్ల నరేష్,మూగల చంటి,ఎల్పి కిరణ్,గద్దల సాయి,మద్దెల ప్రవీన్,సాంబ మధు,సతీష్,మల్యాల నరేష్, మురళి, నాగేంద్రబాబు, అక్షయ్, వెంకటేష్, రాజు, అరవింద్, చంటి, తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా నిర్మిస్తున్న బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలోనీ

**ఆవరణలో బోరు మోటర్ ఫిట్టింగ్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి.**

**రాయపర్తి , జనవరి 4, ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మాణం చేపడుతున్న బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం బోర్ మోటర్ ఫిట్ చేయించిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఆశ్రఫ్ పాషా, పార్టీ కార్యాలయ కార్యదర్శి ఉబ్బని సింహాద్రి,తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రాజేందర్ రెడ్డికి తి.తీ.దే లడ్డూ ప్రసాదం అందజేసిన మండల వైస్ ప్రెసిడెంట్



**రాయపర్తి, జనవరి 4,ప్రజాజ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి కుటుంబ సభ్యులందరికీ శ్రీ వెంకటేశ్వర స్వామి టీటీడీ వారి నిండు ఆశీస్సులు ఉండాలని కోరుకున్న.మండల పార్టీ ఉపాఅధ్యక్షులు భూక్యా సమ్మయ్య. వరంగల్ జిల్లా రాయపర్తి కాంగ్రెస్ పార్టీ ఉపాఅధ్యక్షులు భూక్యా సమ్మయ్య ఇటీవల శ్రీ వెంకటేశ్వర స్వామి మాల ధరించి ఇరుముడితో టీటీడీ శ్రీ వెంకటేశ్వర స్వామి -తిరుపతి దర్శనం చేసుకొని ఝాన్సీ రాజేందర్ రెడ్డి టీటీడీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిండు ఆశీస్సులు ఆరశీర్వాదం ఉండాలని కోరుకుంటూశని వారం లడ్డు ప్రసాదం, 2025క్యాలెండర్, డైరీ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా సమ్మయ్య,మండల నాయకులు: రెంటల గోవర్ధన్ రెడ్డి, మద్దెల వెంకన్న, మాదారపు అశోక్, కాంచనపల్లి వనజారాణి, సారంగం, పీరాని ప్రవీణ్, శ్రీను, దేదావత్ రామ నాయక్, నరసింహుల రామ్మూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీడీవో కిషన్




**రాయపర్తి ,జనవరి 4 ,ప్రజా జ్యోతి.** టీ.ఎస్. యు.టి.ఎఫ్ డైరీ ఉపాధ్యాయులకు దిక్సూచి-- టీఎస్ యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణలో ఎం.పీ.డీ.వో కిషన్ రాయపర్తి.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో, విద్యారంగం పరిరక్షణలో టీఎస్ యుటిఎఫ్ ఎంతో కృషి చేస్తుందని రాయపర్తి ఎంపీడీవో కిషన్ గారు అన్నారు .శనివారం ఎంపీడీవో కార్యాలయంలో టిఎస్ యుటిఎఫ్ డైరీ మరియు వాల్ కేలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్ గారు మాట్లాడుతూ డైరీ ఉపాధ్యాయులకు ఎంతో దిక్సూచిగా ఉంటుందని, అనే అంశాలతో డైరీని చక్కగా రూపొందించారని అన్నారు.విద్యారంగం పరిరక్షణకు , విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని అన్నారు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని విద్యార్థులకు మెరుగైన విద్యాభ్యాసాన్ని అందించి మంచి పౌరులు గా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి వెంకటేశ్వర్ రావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్ గారు మరియు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్కు గండి సాయి ఎంపిక

**- జిల్లాస్థాయి పోటీల్లో తృతీయ స్థానంలో విజయం**



**మరిపెడ,జనవరి04(ప్రజాజ్యోతి)** మరిపెడ మోడల్ స్కూలుకు చెందిన పదవ తరగతి విద్యార్థి గండి సాయి రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో ఎంపికయ్యాడు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్టులో గండి సాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు.
ఈ సందర్భంగా జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులు తృతీయ స్థానంలో విజయం సాధించి రాష్ట్రస్థాయి సోషల టాలెంట్ టెస్ట్ కి ఎంపికైనట్లు మరిపెడ ఎంఈఓ అనితా దేవి తెలిపారు.మరిపెడ ఉన్నత పాఠశాలలో బహుమతు లను ప్రకటించారు.ఇటీవల మండల స్థాయిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు.టాలెంట్ టెస్ట్ నిర్వహించడంలో భవిష్యత్ తరాలకుఇది ఎంతో ఉపయోగమన్నారు. అంతేగాక ఇలాంటి టెస్టుల ద్వారా వార్షిక పరీక్షలు తదితర ఎంట్రెన్స్ టెస్టులకు ఇది ఎంతో విద్యార్థులకు ఉపయోగకరమన్నారు.

## సహా చట్టం మండల కన్వీనర్ గా బూర్ర సాయికుమార్ నియామకం



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 04** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలానికి చెందిన బూర్ర సాయికుమార్, యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ గణపురం మం డల కన్వీనర్ గా నియమించినట్లు ఆర్టిఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ తెలి పారు గతంలో విద్యార్థి సంఘం నాయకు డుగా బాధ్యతలు నిర్వర్తించారు సాయికుమార్ మాట్లాడుతూ అ వినీతి అక్రమాలు తావు లేకుండా అవినీతి పాలనకు అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టం ఒక ఆయుధంగా పనిచే స్తుందని అవినీతి అధికారులను సమాచార హక్కు చట్టం ఒక బ్రహ్మాస్త్రంగా పనిచేస్తుందని నన్ను ఎన్నిక చేసినందుకు జిల్లా కన్వీనర్ జిల్లా కమిటీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలుకు సావిత్రిబాయి పూలే స్టేట్ లెవెల్ అవార్డు




**మరిపెడ,జనవరి04(ప్రజాజ్యోతి)**మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేయుచున్న బొమ్మెర స్వప్న కు బీసీ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించిన సావిత్రిబాయి పూలే స్టేట్ లెవెల్ మహిళా ప్రతిభ పురస్కారం అవార్డు-2025 లభించింది.వారిని రవీంద్ర భారతి హైదరాబాదులో నిన్న అనగా జనవరి 3,న మెడల్ మరియు సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించడం జరిగింది. ముఖ్యఅతిథి గామహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క హాజరయ్యారు. సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేసిన ఆమె 194వ జయంతి సందర్భంగా స్వప్న యొక్క సేవలను గుర్తించి అవార్డును ఇచ్చి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆమె యొక్క సేవలను కొనియాడి పాఠశాలలో కూడా శాలువా బొకేలతో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్,ఉపాధ్యాయులు దేవుల, నెహ్రూ, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, ప్రసాదరావు, సారయ్య, జహీదా బేగం, సురేష్,అనిత,సుధా,మంజుల మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- మండల అధ్యక్షులు సూరారం రాజు
- మాదిగలంతా తరలిరావాలి
- మాదిగ కళ మండలి మండల కమిటీ ఎన్నిక

**అడ్డగూడూర్ జనవరి 4 (ప్రజా జ్యోతి)**

అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫిబ్రవరీ7న నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయుటకై మాదిగ కళామండలి మండల కమిటీ ఏర్పాటుకొరకు సూర్యాపేట మాదిగ కళ మండలి జిల్లా అధ్యక్షులు ఎర్ర అందీప్ మాదిగ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ చిప్పలపల్లి మల్లేష్ మాదిగ వంగూరి నరేష్ మాదిగ ఇంచార్జ్ లుగా హాజరై నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమం లో పలువురు మాట్లాడుతూ మంద క్రిష్ణ మాదిగ తలపెట్టిన ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై ప్రతి ఇంటినుండి మాదిగ బిడ్డ ఒక సైనికుడై తమ కళారుపాలను



ప్రదర్శించుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు మండల అధ్యక్షుడిగా బాలెంల మల్లేష్ మాదిగ ఉపాధ్యక్షుడిగా మేకల తరుణ్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా మందుల నవీన్ కుమార్ మాదిగ కార్యదర్శిగా బోడ యాదగిరి కోశాధికారిగా చిప్పలపల్లి తేజ సంయుక్త కార్యదర్శిగా ఊడుగు మల్లేష్ మాదిగ మిగతా కార్యవర్గ సభ్యులకు నియామక పత్రం అందజేయడం జరిగింది బాలెంల మల్లేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎన్నుకున్న వారికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం విజయవంతం కోసం నా వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎం.ఆర్.పి.ఎస్ అధికార ప్రతినిధి పనుమటి సతీష్ మాదిగ ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ మాదిగ ఉపాధ్యక్షులు మందుల జానీ మాదిగ, జిల్లా రాకేష్,సీనియర్ నాయకులు దర్శనలా సతీష్ మాదిగ ఎడ్ల వెంకటయ్య మాదిగ,. బోనాల నరేందర్,గజ్జెల్లి కృష్ణ,చిప్పలపల్లి సుధాకర్ మాదిగ బుర్రు ప్రభాకర్ మాదిగ తీగల సైదులు ఊడుగు మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్

**భువనగిరి,జనవరి 4(ప్రజాజ్యోతి):**

జాగృతి విద్య సంస్థల అధినేత ప్రైవేట్,డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా,బొజ్జ సూర్యనారాయణ రెడ్డి జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి స్వీట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపిన



మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ
ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకునే మంచి మనసున్న సూర్యనారాయణ రెడ్డి, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో,సదా వర్ధిల్లాలని మనసారా దీవించారు.అదే అలాగే ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా**

**అడ్డగూడూర్ జనవరి 4 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో శనివారం నాడు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అడ్డగూడూరు మండల అధ్యక్షుడు చింత సుధాకర్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశం లో తెలంగాణ జర్నలిస్టు



యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు యం. డి.షానూర్ బాబా హాజరై మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని, జర్నలిస్టులకు నివాసయోగ్యకరమైన ఇండ్ల స్థలాలు అందించి ఇందిరమ్మ గృహ పథకం కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,వృత్తిపరంగా అనారోగ్యానికి గురైనప్పుడు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించి ఆదుకోవాలని , జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టు పిల్లలకు కార్పొరేట్ స్థాయి పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని, జర్నలిస్టులకు గౌరవ వేతనాన్ని 15వేలు అందించాలని తక్షణమే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డగుడూరు మండల అధ్యక్షులు చింత సుధాకర్, మండల కార్యదర్శి కట్కూరి వేణు, గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**భువనగిరి,జనవరి 4(ప్రజాజ్యోతి):**

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులో,ఎక్స్ప్లోజివ్స్ కంపెనీలో,జరిగిన పేలుడు ప్రాంతాన్ని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. ప్రమాదంహాజరగడానికి గల కారణాలను పరిశ్రమలో ఉన్న అధికారులను అడిగి తెలుసుకున్నారు.గాయపడిన వారి,ఆరోగ్య పరిస్థితి పట్ల ఆరా తీశారు. ప్రమాదాలు జరుగుతున్నయాజమాన్యాలు పట్టించుకోవడం లేదని, జరిగిన ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.



అనంతరం భువనగిరి,ఏరియా ఆస్పత్రిలో చనిపోయిన కనకయ్య మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులని పరామర్శించారు.అదే విధంగా కస్తూరి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ప్రమాదం ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రణాళికలు

- విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు గోడపత్రిక ఆవిష్కరణ
- జిల్లాలో జాతీయ రహదారులపై 57 బ్లాక్ స్పాట్స్ ల గుర్తింపు
- త్వరలో మంత్రి కోమటిరెడ్డి సహకారంతో జిల్లాలో ర్యాలీలు
- జిల్లాలో 6 జాతీయ రహదారులు, 3 రాష్ట్ర రహదారులు
- డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు శిబిరాల ఏర్పాటు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

జనవరి ఒకటి నుండి నెలరోజుల పాటు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాన్నీ విజయవంతం చేసేందుకు నల్గొండ జిల్లాలో అవసరమైన ప్రణాళికను రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ కు తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవ నిర్వహణపై శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవం పై ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం చేపడుతున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ మంత్రికి వివరిస్తూ.. రోడ్డు భద్రత మాసోత్సవానికి సంబంధించి.జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు గోడపత్రికను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జాతీయ రహదారులపై 57 బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం జరిగిందని, ఆ బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఇదివరకే బ్లాక్ స్పాట్స్ రబ్బర్ స్టడ్స్ తో పాటు, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటు చేశామని, రోడ్డు భద్రత మహోత్సవం సందర్భంగా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారిస్తామని తెలిపారు. జిల్లాలో వాహనదారులు, ప్రజలు, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా






నెలాఖరులోపు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటు, ఇతర ప్రజాప్రతినిధులు అందరినీ సమన్వయం చేసుకొని జిల్లా, మండల స్థాయిలలో పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీలను నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏకశిలా ఇంటర్నేషనల్ పాఠశాలలో రోడ్డుభద్రతకు సంబంధించి అవేర్నెస్ పార్కును ఏర్పాటు చేయనున్నామని, 300 చదరపు అడుగులలో ఈ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. నల్గొండ జిల్లాలో 6 జాతీయ రహదారులు, 3 రాష్ట్ర రహదారులు ఉన్నాయని, ప్రమాదాలు నివారించడంలో భాగంగా జాతీయ రహదారుల పై డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖతో కలిసి తీసుకున్న చర్యల వల్ల 17 బ్లాక్ స్పాట్స్ తగ్గాయని, ప్రస్తుతం 49 బ్లాక్ స్పాట్స్ జిల్లాలో ఉన్నాయని తెలిపారు. జాతీయ రహదారులపై డ్రైవర్లకు కంటి పరీక్షలకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, అదేవిధంగా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.
మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి స్పందిస్తూ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించే ఆలోచన వినూత్నంగా ఉందని జిల్లా కలెక్టర్ ను అభినందించారు. అంతకుముందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు భద్రత మహోత్సవం పై మాట్లాడుతూ గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు జరిగేవని, కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని వారోత్సవాలకు బదులుగా మాసోత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. రోడ్డు భద్రత మహోత్సవం లో అన్ని శాఖలను భాగస్వామ్యం చేయాలని, జిల్లా స్థాయి మొదలుకొని గ్రామస్థాయి వరకు అందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, చిన్నప్పటినుండి పిల్లల్లో అవగాహన కల్పించడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. మండల కేంద్రాలతో పాటు, జిల్లా కేంద్రాలలో రోడ్డు భద్రతపై ర్యాలీలు నిర్వహించాలని, అన్నిచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, అలాగే సినిమా థియేటర్లలో స్లైడ్స్ ద్వారా, పోస్టర్లు, బ్యానర్ల ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని, రోడ్లపై ప్రమాదాలు సంభవించకుండా డ్రైవర్లతోపాటు, 2 వీలర్, 4 వీలర్ అన్ని వాహనదారులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత,అలాగే రోడ్డు ప్రమాదాలను నివరించడాన్ని సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు. ఎవరైనా రహదారి భద్రతకు సంబంధించిన నియమాలను ఉల్లంఘిస్తే అవసరమైతే వారి లైసెన్సులను రద్దు చేసేలా నియమాలను తీసుకొస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రి సంక్షేమ హాస్టళ్ళు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు అమలు చేస్తున్న కార్యక్రమాలపై మాట్లాడుతూ అన్ని సంక్షేమ హాస్టళ్ళు,స్కూల్లలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త మెనూ ను అమలు చేస్తున్నదని, జాయింట్ కలెక్టర్ల కు ఈ బాధ్యతను అప్పగించడం జరిగిందని, అందువల్ల అధికారులు తరచూ హాస్టల్ లను తనిఖీ చేసి భోజనం, నాణ్యత, సరుకులు వంటివి తనిఖీ చేయాలని చెప్పారు. మహిళా ప్రయాణికులు ఎక్కువగా ప్రయాణించే ప్రాంతాలలో బస్సుల సంఖ్యను పెంచడంపై రవాణా శాఖ అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్ పై సైతం అవగాహన కల్పించాలని అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ రహదారి భద్రత మహోత్సవం సందర్భంగా చేపట్టే కార్యక్రమాలపై కలెక్టర్లు, జిల్లా ఎస్పీలకు తెలియజేశారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, ఆర్టీవో లావణ్య, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# నల్గొండలో అందుల కోసం ప్రత్యేక లైబ్రరీ

**సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లలో ఐదు శాతం రిజర్వేషన్లను పాటించాలి**

**కలెక్టర్ ఇలా త్రిపాటి**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

జిల్లాలో అందుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడానికి బ్రెయిలీ




బుక్ లిస్టుని తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లలో ఐదు శాతం రిజర్వేషన్ విధిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. అందుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదిన వేడుకలను శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దూర ప్రాంతాలలో పనిచేస్తున్న ఆరుగురు ఉపాధ్యాయులను సౌకర్యాలు కలిగినటువంటి మైదాన ప్రాంతాలకి డిప్యూటేషన్ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని అందుల సమక్షంలో నిర్వహించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కేవీ కృష్ణవేణి మాట్లాడుతూ అందుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ చరిత్రను వివరించారు. అందుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేయడం జరుగుతుందాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రాజకుమార్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ పద్మ, డిఆర్డిఏ





డిపిఎం మోహన్ రెడ్డి, సిడిపిఓ హరిత, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ సిబ్బంది సునీత నాగిరెడ్డి, వెంకటరెడ్డి, వివిధ అంద సంఘం నాయకులు సైదులు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కొండా వెంకయ్య

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**



నల్గొండ జిల్లా పంచాయతీ అధికారిగా కొండా వెంకయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లాకు చెందిన వెంకయ్య 1989 లో గ్రూప్ 3 ఉద్యోగంలో ఎంపికై కరీంనగర్ జిల్లాలో మొదటిసారిగా విడివో గా బాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం నల్లగొండ డిపిఓగా పనిచేసిన కాశ మురళి ని బదిలీ చేస్తూ ఆయన స్థానంలో మేడ్చల్ మల్కాజి గిరి డిపిఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న వెంకయ్య ను నల్లగొండ డిపిఓ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 31న ఉత్తర్వులు జారీ చేసింది. కాగా వెంకయ్య శనివారం బాధ్యతలను తీసుకున్నారు.

### మళ్లీ కలిసి పని చేసే అవకాశం...

ప్రస్తుత నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, నూతన డిపిఓ కొండా వెంకయ్య గతంలో అంతా ఒకే జిల్లా లో కలిసి పనిచేశారు. ప్రస్తుత నల్గొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి, గతం లో ములుగు జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. అదేవిధంగా నల్లగొండ ప్రస్తుత ఎస్పీ శరత్ చంద్ర పవర్ ములుగు లో ఏఎస్పీగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో కొండా వెంకయ్య డిపిఓగా బాధ్యతలు నిర్వర్తించారు.

### కొత్త సార్ పై ఎన్నో ఆశలు...

ఇంతకాలం నల్లగొండ జిల్లా డిపిఓగా పనిచేసిన మురళి నుండి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న నల్లగొండ జిల్లా పంచాయతీ కార్యదర్శులు, కొత్త డిపిఓ ద్వారానైనా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో తిష్ట వేసిన కొందరి వల్ల తాము ఎంతో ఇబ్బంది పడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ కార్యాలయంలో నెలకొన్న సమస్యలను నూతన డిపిఓ పరిష్కారం చేయాలని పలువురు పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు.

## ఆర్టిఏ సభ్యునిగా కూసుకుంట్ల రాజిరెడ్డి

**గతంలో యువజన కాంగ్రెస్ కనగల్ మండల అధ్యక్షుడిగా బాధ్యతల నిర్వహణ**

**ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న రాజిరెడ్డి**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

రీజినల్ ట్రాన్స్ ఫోర్ట్ అథారిటీ (ఆర్టిఏ) సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూసుకుంట్ల రాజి రెడ్డి నియమితులయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి జిల్లా నుంచి ఒకరిని ఆర్టిఏ సభ్యుడిగా నియమించింది. నల్గొండ జిల్లా నుంచి రాజిరెడ్డి నియమిస్తూ శనివారం తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఉత్తర్వులు జారీ



చేశారు. కనగల్ మండలం చెర్ల గౌరారం గ్రామానికి చెందిన రాజిరెడ్డి గతంలో యువజన కాంగ్రెస్ కనగల్ మండల అధ్యక్షుడిగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా, నాయకుడిగా పనిచేస్తున్నారు.రాజిరెడ్డి ఆర్టిఏ సభ్యుడిగా నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యుడిగా తన నియామకానికి కృషిచేసిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా కూసుకుంట్ల రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థుల ఆలోచన విధానాన్ని పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి

- ప్రపంచంలో సైన్స్ కు పోటీ పెరుగుతున్నది
- ఆధునిక వ్యవసాయ రంగంలో సైన్స్ ది కీలకపాత్ర
- విద్యార్థుల సంఖ్యను పెంపొందించడంపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలి

**శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసి వారి ఆలోచన విధానాన్ని పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా



సుఖేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న డాన్ బోస్కో ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన, సైన్స్, గణిత, పర్యావరణ ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రదర్శనలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో సైన్స్ కు పోటీ పెరుగుతున్నదని అన్నారు. సైన్స్ ఆధారంగానే జీవన



విధానం మారుతున్నదని, ఆధునిక వ్యవసాయ రంగంలో సైన్స్ ది కీలకపాత్ర అని, అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరుగుతున్నదని తెలిపారు. వ్యవసాయ రంగంలో మానవ వనరులను తగ్గిస్తూ గిట్టుబాటు ధరలు ఏ విధంగా సాధించాలో రైతులు అవలంబిస్తున్నారని, గతంలో వ్యవసాయం చేయడం కష్టంగా ఉండేదని, శాస్త్రవేత్తలు వివిధ రకాల యంత్ర పరికరాలు, పనిముట్లు కనుక్కోవడం వల్ల ప్రస్తుతం వ్యవసాయం చాలా సులభమైందని తెలిపారు. బీటెక్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఒక సబ్జెక్టుగా ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మన్ తెలిపారు. సైన్స్, గణితం, పర్యావరణం, కమ్యూనికేషన్ తదితర ముఖ్యమైన 7 అంశాలు మనిషి చుట్టూ ముడిపడి ఉన్నాయని, జిల్లా స్థాయిలో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో 236 ప్రాజెక్టుల ను 2000 మంది విద్యార్థులు సందర్శించడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తు శాస్త్రవేత్తలను తయారు చేయడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని, విద్యార్థుల సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీసి వారిని శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని, విద్యార్థుల ఆలోచన విధానాన్ని పెంపొందించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధనత ఇస్తున్నదని, ఇందులో భాగంగా బడ్జెట్ లో ప్రతి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలను విద్య పై ఖర్చు చేస్తున్నదని, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల వ్యవస్థను అమలు చేస్తున్నదని, రాష్ట్రవ్యాప్తంగా 28 నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. శాస్త్ర సాంకేతికత పెరుగుతున్న కొద్దీ లాభాలు, నష్టాలు రెండు ఉన్నాయని ముఖ్యంగా తెలంగాణలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టూ జిల్లాలు ఉండడం, అన్ని వసతులు ఉండడం, ట్రాన్స్పోర్ట్ తో పాటు, రవాణా, రోడ్డు మార్గాలు పెంపొందడం ఉన్నప్పటికీ నల్గొండ జిల్లాలో తక్కువ అక్షరాస్యత ఉందని అన్నారు. అక్షరాస్యత తక్కువ ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడమే కాకుండా ప్రత్యేక నిర్ణయాలతో ఆ మండలాలలో వసతులను కల్పించి అక్షరాస్యతను పెంపొందించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల ఇరవై వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని, 26 వేల పాఠశాలలు ఉన్నాయని, 6000 పాఠశాలలు మూతపడే పరిస్థితిలో ఉన్నాయని, గురుకులాలలో ఆరు లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, డ్రాప్ అవుట్లను తగ్గించి విద్యార్థుల సంఖ్యను పెంపొందించడంపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలని అన్నారు.జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ప్రదీప్ ఫౌండేషన్ సీఈఓ గోనా రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతిలు మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, డాన్ బోస్కో స్కూల్ ప్రిన్సిపల్ బాలశౌరి రెడ్డి, గుమ్మలమోహన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఎస్సీ వర్గీకరణ పట్ల తమాషా చేస్తే తడాఖా చూపిస్తాం

* ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో లక్ష డప్పుల చప్పుడు..!
* వేయి గొంతులతో మండే మాదిగ ల గుండెచప్పుడు..!
* ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ





**రామారెడ్డి జనవరి 4 (ప్రజాజ్యోతి)** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ జాతి పట్ల వీరాభిమానిగా మాటల్లోనే మద్దతు గా నటిస్తూ, చేతల్లో క్షమించరాని ద్రోహానికి పాల్పడుతున్నారని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాడని, ఇంకా తమాషా చేస్తే తడాఖా చూపిస్తామని ,ఫిబ్రవరి 7 న లక్ష డప్పులు వేయి గొంతులతో హైదరాబాద్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ముప్పై ఏండ్లుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు ఇతర ఎస్సీ కులాలు ఎన్నో త్యాగాలు త్యాగపూరిత ఉద్యమాలు చేసి చివరకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాదించుకుంటే దేవుడు వరమిచ్చినా పూజారి కరునణించనట్లుగా స్వార్థపరుల తాటాకు చప్పుళ్లకు వర్గీకరణ అమలు చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ లకు,ఇతర ఎస్సీ కులాలకు తీరని అన్యాయం చేస్తున్నారని, మాదిగ ల ఇతర ఎస్సీ కులాల ఉసురు ఊరికే పోదని అది చరిత్ర రుజువు చేసిందని దాన్ని రేవంత్ రెడ్డి మర్చిపోవద్దని గుర్తుచేశారు.ఎవరి దయా దాక్షిణ్యాలవల్ల వర్గీకరణ రాలేదు కాలేదని, మాదిగ జాతి త్యాగాలు త్యాగపూరిత ఉద్యమాలవల్ల సుప్రీంకోర్టు ద్వారా విజయం సాధిస్తే దాన్ని అమలు చేయకుండా అడ్డు పడుతున్న వ్యక్తులకు, శక్తులకు చావు డప్పు మోగిస్తామని, తమాషా చేస్తే తడాఖా చూపిస్తామని గుర్తు చేస్తున్నాం అన్నారు.ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల నూతన కమిటీలపునఃనిర్మాణంలో భాగంగా శనివారం రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో డప్పులతో ర్యాలీ నిర్వహించి లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ, ముఖ్య అతిథిగా హాజరు కాగా సీనియర్ నాయకులు కొత్తోల్లయాదగిరి మాదిగ, మహిళా నాయకురాలు సట్టి లక్ష్మి మాదిగ, బానపురం లావణ్య మాదిగ, మండల కాస్తారి శైలేష్ మాదిగ,కర్రెం బాల రాజు,నూతన అధ్యక్షుడిగా తాండ్ర మల్లేష్, ఉపాధ్యక్షులు పల్లె స్వామి,ప్రదాన కార్యదర్శి గిరి సాయిలు, యూత్ విభాగం అద్యక్షులు చిన్నవారి లింగం, ఉపాధ్యక్షులు సురేందర్ ప్రదాన కార్యదర్శి అఖిల్ మహిళా విభాగం అధ్యక్షురాలు గిరి శాంతవ్వ, ఉపాధ్యక్షులు ఎల్లిభూమయ్య లను ఎన్నుకోవడం జరిగింది.

## డ్రోన్ ద్వారా కలుపు నివారణ



**రామారెడ్డి జనవరి 4 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో వరి వెదజల్లే పద్ధతిలో రైతు పొలంలో శనివారం మండల ఏఈఓ రాకేష్ పర్యవేక్షణలో డ్రోన్ ద్వారా కలుపు మందును పిచికారి చేయించడం జరిగింది. ఇలా వెదజల్లే పద్ధతిలో డ్రోన్ ద్వారా పిచికారి చేయడం రైతులకు సులభం అదేవిధంగా సమయం కూడా ఆదవుతుంది. సుమారు ఐదు నుండి పది నిమిషాలలో ఒక ఎకరం పిచికారి చేయడం జరుగుతుంది. తద్వారా రైతుల ఇబ్బంది పడాల్సిన అవసరం లేకుండా పొలం అంతట సమపాలుగా పిచికారి బాగుంటుందని ఏఈఓ రాకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి సాగు కోసం పోచారం ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల

**నాగిరెడ్డిపేట్,జనవరి04(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి మండలాలకు వరప్రదాయిని అయినా పోచారం ప్రాజెక్ట్ నీటిని యాసంగి పంటల సాగు కోసం శనివారం జిల్లా ఎస్ఈ విద్యావతి, ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్ విడుదల చేశారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం (1.820 టీఎంసీ)లకు గాను 1.60 (టీఎంసీ)లు నిండి ఉంది. యాసంగిలో పంటల సాగు కోసం ప్రాజెక్టు పరిధిలో ఏ జోన్ ఆయకట్టుకు చెందిన 10,500 ఎకరాల సాగు కోసం 5విడతల్లో నీటిని విడుదల చేయడానికి నీటి పారుదల శాఖాధికారులు నిర్ణయించారు. 15 రోజులు నీటిని అందించి 10 రోజులు నీటిని నిలుపుదల చేస్తూ 5 విడతల్లో పంటల సాగుకు నీటిని అందించనున్నారు. ప్రధాన కాల్వ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య,సీనియర్ నాయకులు రాంచంద్రారెడ్డి,ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం,ఉపాధ్యక్షులు లక్ష్మణ్ రాగూర్,ఇరిగేషన్ డిఈ వెంకటేశ్వర్లు,తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ ప్రభాకర్ చారీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, కుమార్,నర్సింహ రెడ్డి పారుఖ్, వసురం, సంజీవులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేశ్వర్, మండల యూత్ ప్రెసిడెంట్ శ్రీరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నిజాంసాగర్ ప్రాజెక్టుకు 93 ఏళ్లు...!



* శతాబ్ది ఉత్సవాలకు ముస్తాబవుతున్న నిజాం సాగర్ ప్రాజెక్ట్..!
* ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు వరప్రదాయని

**రామారెడ్డి జనవరి 4 (ప్రజా జ్యోతి)** నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మించిన రాజు నవాబ్ ఉస్మాన్ అలీ ఖాన్ నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణమునకు నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్, ప్రధాన ఇంజనీర్.నిజాంసాగర్ ప్రాజెక్టు నిజామాబాద్ జిల్లాలో మంజీర నదిపై నిర్మించడమైనది. ప్రాజెక్టు నిర్మాణము 8 సంలలో (1923-1931) పూర్తి చేయబడినది. నేటికి నిజాంసాగర్ ప్రాజెక్టు వయస్సు 93 వసంతాలు.ఈ ప్రాజెక్టు ప్రధాన కాలువ , ఉపకాలువల వ్యవస్థను 1935 లో పూర్తి చేయడం జరిగినది. ప్రాజెక్టు నిర్మాణమునకు రాళ్ళను గంగర్లగుట్ట, బిచ్కుంద మండలం, అంజిని గ్రామం నుంచి తెచ్చారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణమునకై సున్నం, కంకర జుక్కల్ మరియు అంజన గ్రామముల నుండి రైలు ద్వారా తరలించటమైనది. నిజాంసాగర్ ప్రాజెక్టు డ్యాము నిర్మాణమునకు ఖర్చు 182.09 లక్షలు ప్రాజెక్టు కాలువల నిర్మాణపు ఖర్చు రూ 183.73 లక్షలు నిజాంసాగర్ డ్యాము నిర్మాణ సమయ మునందు 28 వరద గేట్లను ఏర్పరచడమైనది. ఒక్కొక్క వరద గేటు యొక్కవెడల్పు 40 అడుగులు మరియు 2 ఎత్తు 20 అడుగులు.13. వరద గేటు యొక్కబరువు 22 టన్నులు దాని కౌంటర్ బరువు 44 టన్నులు. కాగా అప్పట్లో ప్రాజెక్టు నిర్మాణములో 40 గ్రామలు ముంపునకు గురయినవి. ఈ ప్రాజెక్టు ద్వారా 326 గ్రామలు లబ్ధి పొందుతున్నవి ప్రాజెక్టు నిర్మాణము పూర్తి జరిగిన తర్వాత రైతుల నుండి ఎకరానికి రూ 16/- చొప్పున శిస్తును విధించేవారు. నిజాంసాగర్ డ్యామ్ యొక్కపొడవు 5.63 కి.మీ ప్రధాన కాలువ పొడవు 155 కి.మీ ప్రధాన కాలువ యొక్కనీటి ప్రవాహక సామర్థ్యము 3.400 క్యూసెక్కులు.పంపిణీ కాలువ, పిల్ల కాలువల పొడవు 1700 కి.మీ.డ్యామ్ యొక్క నిర్మాణము ఎత్తు 45.95 మీటర్లు (150 అడుగులు). ఈ ప్రాజెక్టు క్రింద నిర్మాణ సమయమున 2,75,000 ఎకరములకు నీరు అందించుటకు స్థిరీకరించనైనది.ఈ ప్రాజెక్టు యొక్కపరీవాహక ప్రాంతపు విస్తీరము 21,693 మొదట ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.2 శతకోటి ఘనపుటడుగులు. పూడిక చేరుట కారణంగా ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 11.2 శతకోటి ఘనపుటడులకు పడిపోయినది.1974-1978 సంలో గేట్ల ఎత్తును 4.5 అడుగులు పెంచడం ద్వారా నీటి సామర్థ్యం 17.8 శతకోటి ఘనపుటడుగులు పెరిగినది. అదనంగా 20 వరదగేట్లను ఏర్పరచనైనది. దీనితో ప్రస్తుతం 48 వరద గేట్లు కలవు.శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ముంపు ప్రాంత భూమి ఆయకట్టును తొలగించిన ఫిదప , నిజాంసాగర్ ప్రాజెక్టు క్రింద 2,31,339 ఎకరములు పునః స్థిరీకరించడమైనది. 4,32,806 క్యూసెక్కుల అత్యధిక వరద నీరు తేది. 19-09-1962 నాడు విడుదల చేయడమైనది.ప్రాజెక్టు నీరు నిల్వ విస్తీర్ణ వైశాల్యము 36,151 ఎకరములు.ఈ ప్రాజెక్టును గ్రానైట్ రాళ్ళు సుర్ది మోర్టారుతో నిర్మించడమైనది. నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా 10 మెగావాట్ల విద్యుతుత్పత్తి జరుగును. ప్రధాన కాలువకు 82 పంపిణీ కాలువలు కలవు. అలీసాగర్ ఎత్తిపోతల పథకం ను రూలు 262.00 కోట్లతో పూర్తి చేసి తేది 04-11-2007 నాడు అప్పటి ముఖ్యమంత్రి వై. యస్.జాతికి అంకితం చేసినారు ఇట్టి పథకం ద్వారా అలీసాగర్ దిగువన గల 53,793 ఎకరముల నిజాంసాగర్ ఆయకట్టు లబ్ధి పొందినది.అర్గుల్ రాజారాం గుత్ప ఎత్తిపోతల పథకంను రూలు 204.00 కోట్లతో పూర్తి చేసి తేది 18-3-2008 నాడు వై.యస్. రాజశేఖర రెడ్డి,రాష్ట్ర ముఖ్యమంత్రి జాతికి అంకితం, చేసినారు. ఇట్టి పథకం ద్వారా అలిసాగర్ గుత్ప చెరువుల దిగువన గల 38,792 ఎకరముల నిజాంసాగర్ ఆయకట్టు లబ్ధి పొందినది. ప్రస్తుతం 1 లక్ష 25 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తుంది.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు నిజాంసాగర్ ప్రాజెక్టు వరప్రదాయనిగా నిలిచింది. మ రో ఏడేళ్లలో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడానికి ఇప్పటినుంచి సన్నాహాలు జరుగుతున్నాయి.



## ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 32 ,953 రైతు కుటుంబాలకు, రూ, 237 కోట్ల రుణమాఫీ

*ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి

**నాగిరెడ్డిపేట్,జనవరి04(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 32,953 రైతు కుటుంబాలకు నాలుగు దఫాలుగా రూ.237 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి మేరకు రైతులకు రుణమాఫీ జరిగింది. మండలాల వారిగా గాంధారి మండలం లో 5256 రైతు కుటుంబాలకు 44కోట్ల 21లక్షల 10వేల 537 రూపాయలు రుణ మాఫీ జరిగింది. లింగంపేట్ మండలంలో 3365 కుటుంబాలకు 17కోట్ల 59లక్షల 3వేల 127 రూపాయలు నాగిరెడ్డిపేట్ మండలంలో 5251 కుటుంబాలకు 28 కోట్ల 15లక్షల 74వేల 876 లక్షల రుణమాఫీ. రామరెడ్డి మండలంలో 3009 కుటుంబాలకు 24కోట్ల 64లక్షల 20వేల 276 రూపాయలు రుణమాఫీ జరిగింది. సదాశివానగర్ మండలంలో 5030 కుటుంబాలకు 43కోట్ల 33లక్షల 42వేల 916 లక్షల రుణ మాఫీ.తాడ్వాయి మండలంలో 4525 కుటుంబాలకు, 36 కోట్ల 57లక్షల 77వేల 706 రూపాయల రుణమాఫీ. ఎల్లారెడ్డి 4485 కుటుంబాలకు, 24కోట్ల 77లక్షల 84వేల 312 రూపాయల రుణమాఫీ. రాజంపేట మండలంలో 2022 కుటుంబాలకు 14కోట్ల 45లక్షల 50వేల 256 రుణమాఫీ జరిగినట్లు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రజా జ్యోతి దినపత్రికతో ప్రకటించారు.రైతు భరోసా కూడా ప్రతి ఒక్క వ్యవసాయం చేసే రైతుకు అందే విధంగా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## నేరుగా గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు అకౌంట్లో జమ

-- తీరనున్న కార్మికుల సమస్యలు
-- ప్రభుత్వమే నేరుగా అకౌంట్లో జమ చేయుట



**రామారెడ్డి జనవరి 4 (ప్రజా జ్యోతి)** ఇప్పటికే బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించిన పంచాయతీ రాజ్ శాఖ గతంలో గ్రామ పంచాయతీల నుంచి చెల్లింపులు పలు ఇబ్బందులుజనవరి నెల నుంచే అకౌంట్లో వేతనాలు. తీరనున్న 48 వేల మంది కష్టాలు రాష్ట్రంలోని పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఇక నుంచి నెలనెలా జీతాలు వారి అకౌంట్లోనే పడనున్నాయి. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య కార్మికుల బ్యాంకు ఖాతా వివరాలు సేకరించింది. ఈ నెల నుంచే వారి జీతాలను అకౌంట్లలో జమచేయాలని నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. గతంలో వీరికి గ్రామ పంచాయతీల నుంచి జీతాలు ఇచ్చేవారు. దీనివల్ల సమస్యలు తలెత్తేవి. పంచాయతీ కార్యదర్శులు సమయానికి జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడేవారు. వారి కుటుంబాలను పోషించడం కష్టంగా మారేది. ఇప్పుడు నేరుగా అకౌంట్లోనే డబ్బులు జమకానుండడంతో పారిశుధ్య కార్మికులు ఏండ్లుగా ఎదుర్కొన్న సమస్య పరిష్కారం కానున్నది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల వివరాలను పంచాయతీరాజ్ శాఖ సేకరించినట్టు తెలిసింది. వాటిని ఈ- పంచాయత్ వెబ్సైట్లో నమోదు చేసినట్టు సమాచారం. రాష్ట్రంలో 32 జిల్లా పరిషత్లు, 620 మండల పరిషత్లు, 12,769 గ్రామ పంచాయతీల్లో 48 వేల పైచిలుకు మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. దీర్ఘకాలికంగా సేవలందిస్తున్నప్పటికీ వారి వివరాలు ప్రభుత్వం వద్ద లేవు. దీంతో సేవలకు సంబంధించి సీఎం, మంత్రుల సమీక్షల సందర్భంగా స్పష్టమైన సమాచారాన్ని ఉన్నతాధికారులు ఇవ్వలేక పోతున్నారు. జీతాలు సరిగా ఇవ్వడం లేదని, పనిభారం ఎక్కువగా ఉందని కొందరు కార్మికులు వెళ్లిపోతుండగా.. వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవడం లేదు. సరైన సంఖ్య తేలక ఏటా జీతాల చెల్లింపులకు బడ్జెట్ కేటాయింపులు సరిగా జరగడం లేదు. ఒక్కోసారి 3 నెలలపాటు జీతాలు అందట్లేదు. ఈ సమస్యల నేపథ్యంలో వారందరి వివరాలు పక్కాగా నమోదు చేయాలని పంచాయతీరాజ్ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నిజాం షుగర్స్ పునరుద్ధరణకు ప్రభుత్వం సానుకూలం











*రైతుల అవగాహన సదస్సులో ఎమ్మెల్యేలు, కేన్ కమిషనర్ వెల్లడి
*చెరకు సాగుకు ముందుకు రావాలని పిలుపు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్, జనవరి 4 :** చెరకు రైతుల చిరకాల వాంఛ అయిన నిజాం చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, షుగర్ కేన్ కమిషనర్ మల్సూర్ వెల్లడించారు. నిజాం షుగర్స్ ను పునః ప్రారంభించే చర్యల్లో భాగంగా శనివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి శివారులోని సరయు ఫంక్షన్ హాల్ లో స్థానిక శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో ఫ్యాక్టరీ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన చెరకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎమ్మెల్యేలతో పాటు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర రావు తదితరులు సదస్సులో భాగస్వా ముల య్యారు.

చెరకు సాగుకు స్థానికంగా గల అనువైన పరిస్థితులు, చెరకు పంటతో సమకూరే లాభాలు, అందుబాటులోకి వచ్చిన ఆధునిక యంత్ర పరికరాలు, అధిక దిగుబడిని అందించే వంగడాలు, చెరకు సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు తదితర విషయాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు బాలాజీ నాయక్, విజయ్ కుమార్ తదితరులు రైతులకు అవగాహన కల్పించారు. దశాబ్ద కాలం క్రితం వరకు కూడా కొనసాగిన నిజాం షుగర్స్ వివిధ కారణాల వల్ల 2015 నుండి మూతపడగా, ఈ కర్మాగారాన్ని తిరిగి తెరిపించి క్రషింగ్ చేపట్టాలంటే ప్రతిరోజూ కనీసం 3500 మెట్రిక్ టన్నుల చెరకు నిల్వలు అవసరం అవుతాయని, ఏడాదిలో 130 రోజుల వరకు గానుగ ఆడించాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు చెరకు సాగుకు ముందుకు వస్తే ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని భరోసా కల్పించారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఫ్యాక్టరీని పునరుద్ధరింపజేసేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నామని అన్నారు. ఈ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం నిజాం షుగర్స్ ను తెరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రికి సూచించగా, సీఎం సానుకూల వైఖరితో అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యాక్టరీకి సంబంధించి పెండింగ్ లో ఉన్న సుమారు 190 కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. చెరకు పంట సాగుకు రైతులు సంసిద్ధత తెలిపితే, కర్మాగారాన్ని తెరిపించి నిజాం షుగర్స్ కు పూర్వ వైభవం చేకూరుస్తామని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని స్పష్టం చేశారు. చెరకు ఫ్యాక్టరీకి అనుబంధంగా ఉన్న డిస్టిల్లరీ యూనిట్ ను కూడా తెరిపించాలని ధృడ సంకల్పంతో ముందుకెళ్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇప్పటికే ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేసేందుకు ఎన్ని నిధులు వెచ్చించాల్సి వస్తుందనే దానిపై అధికారులు ప్రాథమికంగా అంచనాలు రూపొందించారని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, రైతులు సంప్రదాయంగా వస్తున్న వరి పంటకు ప్రత్యామ్నాయంగా అధిక లాభాలను అందించే చెరకు పంటను సాగు చేయాలని సూచించారు. ఆధునిక యాంత్రీకరణ అందుబాటులోకి వచ్చి సాగు ఖర్చులు గణనీయంగా తగ్గించుకునే వెసులుబాటు ఉందని, అధిక దిగుబడులను అందించే వంగడాలను విత్తుకుని సరైన యాజమాన్య పద్దతులను పాటిస్తే ముమ్మాటికీ చెరుకు లాభసాటి పంట అని అన్నారు.

షుగర్ కేన్ కమిషనర్ మల్సూర్ మాట్లాడుతూ, రైతుల కోరిక మేరకు నిజాం షుగర్స్ పునరుద్ధరణకు సంబంధించి ప్రభుత్వం సానుకూల వైఖరితో ముందుకెళ్తోందని అన్నారు. ఈ దిశగా మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించగా, ఇటీవలే కమిటీ క్షేత్రస్థాయి సందర్శన జరిపిందని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం సుమారు 190 కోట్ల రూపాయల బకాయిలను కూడా చెల్లించిందని అన్నారు. అయితే కనీసం 16 వేల నుండి 18 వేల ఎకరాల విస్తీర్ణంలో చెరకు పంటను సాగు చేస్తే ఫ్యాక్టరీలో క్రషింగ్ జరపవచ్చని సూచించారు. చెరకు సాగుకు ముందుకు వచ్చే రైతు లకు ప్రభుత్వం తరపున సబ్సిడీపై విత్తనాలను సమకూర్చడంతో పాటు అన్ని విధాలుగా తోడ్పడును అందిస్తామని అన్నారు. ఫ్యాక్టరీ పరిధిలోని ఆయా గ్రామాల రైతుల నుండి చెరకు పంట సాగు చేసే విషయమై అభిప్రాయాలను సేకరించి, స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్లాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, చెరకు పంట సాగు పై రైతుల అభిప్రాయాలను తెలుసుకుని, ప్రభుత్వం నుండి వారు ఏమి ఆశిస్తున్నారనే విషయాలను తెలుసుకునేందుకు వీలుగా ఈ సదస్సు నిర్వహించడం జరిగిందని అన్నారు. కాగా, ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలతో పాటు సకాలంలో బిల్లుల చెల్లింపులపై స్పష్టమైన హామీ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అందించే ఇన్సెంటివ్ కు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ప్రోత్సాహకాన్ని జోడించి ఇవ్వాలని, డ్రిప్ పరికరాలు, హార్వెస్టర్లు, సోలార్ ఫెన్సింగ్, ఇతర ఆధునిక యంత్ర పరికరాలకు సబ్సిడీని వర్తింపజేయాలని ఈ సందర్భంగా రైతులు కోరారు. ఈ సదస్సులో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సంబంధిత శాఖల అధికారులు, అధిక సంఖ్యలో చెరకు రైతులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటినా కత్తి కార్తీక గౌడ్ జన్మదిన సంబరాలు

*జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు



**దుబ్బాక,ప్రజా జ్యోతి:** దుబ్బాక పట్టణంలో కత్తి కార్తీక పౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా వేడుకలును నిర్వహించారు.జన్మదిన వేడుకల్లో భాగంగా దుబ్బాక నియోజకవర్గం స్థాయి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపినారు.

## గతంలో రేవంత్ రెడ్డికి సాక్షర భారత్ కోఆర్డినేటర్లు వినతి

*పత్రం అందజేత, ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫలితం దక్కించిన..?



**చిన్నకోడూర్ ,జనవరి 4 (ప్రజా జ్యోతి):** సాక్షర భారత్ గ్రామ మండ ల రాష్ట్ర కోఆర్డినేటర్లను వీధిలోకి తీసుకోవాలని కోరుతూ. సాక్షర భారత్ కోఆర్డినేటర్లు గతంలో రేవంత్ రెడ్డికి .వినతి పత్రం అందజే శారు.హత్ సే హాత్ జోడో పాద యాత్ర చేపట్టిన రేవంత్ రెడ్డికి కలిసి చాలు కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా సాక్షర భారత్ జిల్లా అధ్యక్షులు చల్ల సంతోష్ కుమార్ మాట్లాడుతూ అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సాక్షర భారత్ కార్యక్రమాన్ని శ్రీకారం చుడితే అప్పటికే, రాష్ట్ర ప్రభుత్వాలు 18,000 మంది కోఆర్డినేటర్లను రోడ్లపై పాలు చేశాయని అన్నారు. తిరిగి అందర్నీ వీధుల్లోకి తీసుకోవాలని కోరుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచన మా జాబుల కోసం పోరాటం చేస్తామన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకుంటే రాబో యే అసెంబ్లీ ఎన్నికలలో 18,000 మంది మండల గ్రామ కోఆ ర్డినేటర్ల నామినేషన్ వేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాకు అన్నం పెడితే ప్రస్తుతం ప్రభుత్వం సున్నం పెట్టా యని విమర్శించారు. మళ్లీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకోవడం కో సం కృషి చేస్తామన్నారు. వెంటనే గ్రామ ,మండల కోఆర్డినేటర్లను తక్ష ణమే వీధుల్లోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సాక్షర భార త్ కోఆర్డినేటర్ల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంట సాగులో జాగ్రత్తలు పాటించాలి



**తొగుట జనవరి 04 (ప్రజా జ్యోతి):** మండలం పరిధిలోని ఎల్లారెడిపేట గ్రామ రైతు బుర్ర తిరుపతి గౌడ్ ఆయిల్ పామ్ సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున సందర్శించారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంట సాగు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై రైతులకు అవగాహన కల్పించారు.ఎల్లారెడ్డిపేట క్లస్టర్ పరిధిలో సుమారు 200 ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని తెలిపారు.ఆయిల్ పామ్ నాటిన 3 సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమవుతుంది. మొదటి 3 సంవత్సరాలు చెట్లు ఆరోగ్యవంతంగా పెరిగేందుకు పోషక యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే 4వ సంవత్సరం నుండి మంచి దిగుబడి వస్తుంది. అంతర పంటలు సాగు చేసేటప్పుడు ఆయిల్ పామ్ ఆకుల విస్తరించి ఉన్న ప్రదేశాన్ని వదిలేసి మిగతా ప్రదేశాల్లో అంతర పంట వేసుకోవాలి, అంతర పంట సాగు చేసేటప్పుడు ఆయిల్ పామ్ ఆకులను నరికేయడం మరియు కట్టడం చేయరాదు, ఆకులను ఏపుగా పెరిగే విధంగా చూడాలి. చెట్టు పై ఎప్పుడు 30 నుంచి 35 ఆకులు ఉండేటట్టు చూసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ నాటిన 14 నుంచి 18 నెలల నెలలకు పువ్వు గుత్తులు వస్తాయి వాటిని అబ్లేషన్ పరికరం సహాయంతో మొక్క 32 నెలల వయస్సు వచ్చేవరకు తీసేయాలి ,ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే మంచి దిగుబడి పొందుతారు అని తెలిపారు.

## శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో ఎస్పీ రూపేష్ ప్రత్యేక పూజలు

**జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ మండలంలోని ఝరాసంగం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయా నికి శనివారం కుటుంబ సమేతంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ రాజగోపురం ముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ గర్భగుడి లోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి కి రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని అమృత గుండంలో జల లింగానికి ప్రత్యేక పూజలు చేసి గుండం పూజా నిర్వహించారు.ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి శివ రుద్రప్ప పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, జహీరాబాద్ రూలర్ సిఐ హనుమంతు, ఎస్ఐ టి.నరేష్, ఆలయ రికార్డ్ అసిస్టెంట్ లు, రమేష్, వీరన్న తదితరులు ఉన్నారు.



# ఆరంగేట్రంతోని అద్భుత విలువిద్య ప్రదర్శన

* రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలలో ప్రతిభ కనబరిచిన యువ జ్యోతి క్రీడాకారుడు
* ఖమ్మం విలువిద్య పోటీలలో 30,, 40 మీటర్లలో మెరుగైన స్కోర్
* మాస్టర్స్ విలువిద్య పోటీలకు రామాయంపేట కోచ్





**రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 4:** అత్యంత దుర్భేద మైన ధనుర్విద్య ప్రాచీన కాలం నుండి కూడా ఎంతో శ్రమకు వచ్చి శిక్షణ పొంది ఏకాగ్రత తో మాత్రమే గురువు కను సన్నల లో అనుక్షణం సాధన చేస్తుంటే లభించేది ఆటలలో ఆటవిడుపు శరీరాన్ని కదిలించి బలాన్ని ఉపయోగించి విజయాన్ని సాధించవచ్చు కానీ ధనుర్విద్య శరీరము మనసు ఆత్మ కలయికతోనే ఏకాగ్రత తో సాధించవలసిన అత్యంత శ్రమతో కూడిన విలువిద్య మనము ఎన్నో పురాణ మరియు చరిత్ర కథలలో ఒక్కొక్క విల్లు కా డుకొన్ని సంవత్సరంలు ఏకాంత ప్రదేశంలో నిరంతరం గురువు శిక్షణలో మాత్రమే గురికాడుగా మారుతాడని తెలుస్తుంది నేటి ప్రపంచ పోటీలలో కానీ జాతీయ పోటీలలో కానీ విలువిద్య అత్యంత విలువైన మరియు కష్టతరమైన విద్య క్రీడలకు నవీన యుగ చరిత్రల లో కనిపిస్తాయి కానీ ధనుర్విద్య మనము దేవతలుగా కొలిచే రూపాలు విలువిద్య తో ముడిపడి ఉంటాయి అద్భుతాలు అనాంతాలు బాణాలతో సాధించే ఎన్నో యదార్ధ గాథలు మనకు గోచరిస్తాయి ఆనాడు గురువు మరియు ఒక వెదురు కట్టేతో ఏదైనా జంతువు నరం తో విలువిద్య నేర్చుకునేవారు సులభమైన అయిన వస్తువుల తో గురువు ఉంటే చాలు విద్య అభ్యసించేవారు నేటి కాలంలో ప్రపంచంలోని అనేక దేశాలు భారతదేశం కంటే అత్యంత ప్రభావంతో ప్రపంచ పోటీల్లో ముందంజలో ఉన్నాయి వాటికి అనుకూలమైన ధనుర్ బాణాలను అత్యంత ఖరీదుతో ఏర్పాటు చేసుకున్నాయి అందుకే ఎక్కువ శాతం ఈ పోటీలలో ఎవరు సామాన్య కుటుంబాల పిల్లలు పాల్గొని పరిస్థితిలో లేదు కానీ ఇండియన్ ప్రీమియర్ లింగులో మాత్రం దేశీయ విల్లులు బాణాలతో 30. 40 మీటర్ల పోటీలలో క్రీడాకారులు ప్రతిభ కనబరచవచ్చు కాంపౌండ్. రీకో పోటీలలో అతి ఖరీదైన విదేశీ అల్యూమినియం బిల్లులు మెటల్ బాణాలు వాడి 60 నుండి 70. 80 మీటర్లలో లక్ష్యాన్ని చేదించాలి రామా యంపేట యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ అకాడమీ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల క్రితం సామాన్య కర్రలతో వెదురు పుల్లలతో సాధన చేపట్టింది అది ఎంతో ప్రతిష్టంగా తీసుకొని కొందరు ఆర్థిక సాయంతో మహారాష్ట్ర రాజస్థాన్ మహబూబ్నగర్ ప్రాంతాల నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోటీకి సంబంధించిన విల్లులు బాణాలను వస్తువులను తెప్పించుకొని సాధన చేయడం జరిగింది టార్గెట్ లక్ష్యం సామాన్య ఫెర్ధర్ కూడిన వాటిని ఏర్పాటు చేసుకొని శిక్షణ సాధన జరిగింది. సీఎం కప్ విలువిద్య పోటీలలో మూడు జిల్లాలలో విలువిద్య లేకపోవడం రామాయంపేట పట్టణం నుండి పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో డైరెక్ట్ గా రాష్ట్రస్థాయి విలువ పోటీలకు యువజ్యోతి స్పోర్ట్స్ అర్జరి అకాడమీ క్రీడాకారులు చేరుకోవడం జరిగింది కానీ ఆశ్చర్యకరమైన విషయము సాధనలో ఐదు నుండి 15. మీటర్ల వరకు మాత్రమే లక్ష్యాన్నిషేదించే క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో 30 నుండి 40 మీటర్లు స్కోర్ సాధించడం అద్భుతమైన విషయమని అక్కడ రాష్ట్రస్థాయి అర్చరివిభాగపు సీనియర్ క్రీడాకారులు కోచులు ప్రశంసించడం జరిగింది రాష్ట్ర విలువిద్య నిర్వహణ అధికారి శంకరయ్య పార్టిసిపేషన్ ధ్రువ పత్రాన్ని హర్షవర్ధన్ కు అందజేశారు ఈ పోటీల్లో కాంపౌండ్ రీకో బాణాలు లేకపోవడంతో ముగ్గురు క్రీడాకారులు ఎంపికైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో కస్తూరి హర్షవర్ధన్ పాల్గొని నలభై మీటర్ల పోటీలలో 36 స్కోర్ 30 మీటర్ల పోటీలలో 46 స్కోర్ సాధించడం అద్భుతమైన విషయమని రామాయంపేటయువజ్యోతి అర్చరి అకాడమీ కోచ్ సత్యనారాయణ తెలిపారు చెన్నైలో జరిగే మాస్టర్స్ అర్చరి. పోటీలలో రాష్ట్ర కోచులు ఆహ్వానించడం జరిగిందని ఆయన తెలిపారు అతిపెద్ద టార్గెట్లో సాధించిన అనేక జిల్లాలున్న మెదక్ జిల్లా నుంచి మాత్రం అసాధ్యమైన పోటీలో మంచి స్కోర్ సాధించి రాష్ట్ర స్థాయిలో మెదక్ రామాయంపేట పేరు లెక్కించుకోవడం ఎంతో సంతోషకరమని ఆయన తెలిపారు విలువిద్య అభివృద్ధికి మరియు జాతీయ అంతర్జాతీయ పోటీలకు కావలసిన కాంపౌండ్ మరియు రికో విల్లు బాణాలకు ఎవరైనా ఆర్థిక సాయం అందిస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ విజయం పట్ల రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజా గౌడ్ హౌస్ ఆఫీసర్ ఎస్సై బాలరాజు మంజీరా విద్యాలయం ప్రిన్సిపల్ పుట్టి సురేష్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి ముదిరాజ్ జిల్లా మహాసభ అధ్యక్షుడు పుట్టి రాజు మార్నింగ్ స్టార్స్ క్రికెట్ సంగం కోఆర్డినేటర్ బసనపల్లి మల్లేశం లయన్ రక్తదాత సమూహ కోఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి మెదక్ జిల్లా నాగరాజు వీఈటి లు నాగచందర్ పిడి కిరణ్ హాస్యం వ్యక్తం చేశారు.

## పట్టణాల్లో అందే విద్య నేడు అక్షర పాఠశాలలో లభ్యం

మండలంలో మొదటి స్మార్ట్ క్లాస్ రూమ్ ప్రారంభం



**జగదేవపూర్:04డిసెంబర్ (ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండల కేంద్రంలో గల అక్షర పాఠశాలలో శనివారం నాడు వచ్చే 2025 - 26 విద్యా సంవత్సరం కు గాను నూతన ఆదర్శ తరగతి గదిని మండల ఎమ్. ఈ .ఓ మాధవరెడ్డి మరియు కాంప్లెక్స్ హెచ్. ఎమ్ సైదులు తో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన విద్య విధానాన్ని కొనసాగించడం గొప్ప విషయమని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠశాలలు కూడా మరాల్సిన అవసరం ఉంది అన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ సిస్టమ్ కు అనుగుణంగా విద్యా వ్యవస్థ మారుతుంది కాబట్టి ప్రతి ఒక్క పాఠశాల మరాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. జగదేవపూర్ లో ఈ ప్రొపెల్ అత్యాధునిక సిస్టం అక్షర పాఠశాల వాళ్ళు తీసుకోవడం సంతోషం అని యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు డిజిటల్ విధానం లో విద్యా నేర్చుకోవాలి అనేది రానున్న రోజుల్లో తప్పనిసరి అన్నారు. కరెస్పాన్డెంట్ రామస్వామి మాట్లాడుతూ అక్షర పాఠశాల యాజమాన్యం విద్యార్థుల విద్యా అభివృద్ధి కోసం కట్టుబడి ఉంది అన్నారు. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని అధునాతన సాంకేతిక విద్యావిధానం వైపు అడు గులు వేయాలని అన్నారు. రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు మొగుతాయి కాబట్టి అలాగే విద్యార్థుల బావిషత్తు కోసం తల్లిదండ్రులు కూడా పాఠశాల యాజమాన్యం తో కలిస్తేనే మనం విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడానికి అవకాశం ఉంది అని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు కు తోడ్పాటు అందించాలి అన్నారు. మారుతున్న పోటీ ప్రపంచంలో భాగంగా మనం కూడా మారాలని తెలిపారు. పట్టణాల్లో అందించే విద్య అక్షర పాఠశాల లో అందించడానికి జయమాన్యం సిద్ధమైంది అని తెలిపారు. అక్షర పాఠశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల కు శిక్షణ నైపుణ్యాన్ని నేర్పించి ముందుకు సాగుతుంది అన్నారు.పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులు మరియు ఉపాధ్యాయులు జయమాన్యం తో కలిస్తేనే విద్యార్థుల కు మంచి విద్యా అందుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెస్పాన్డెంట్ రామస్వామి , ప్రిన్సిపాల్ సంతోషిజ్యోతి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్, ఇంచార్జి రేణుక , ప్రొపెల్ సిద్దిపేట జిల్లా ఇంచార్జి ఉదయ్ ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కత్తి కార్తీక సేవలు అభినందనీయం

-ఘనంగా కత్తి కార్తీక జన్మదిన వేడుకల

- శుభాకాంక్షలు తెలిపిన పలు సంఘాల నాయకులు

**దుబ్బాక,ప్రజా జ్యోతి** దుబ్బాక నియోజకవర్గంలోని పేద ప్రజలకు తన స్వంత ఖర్చులతో కత్తి కార్తీక గౌడ్ చేస్తున్న సేవలు అభినందనీయమని టిసిఎఫ్ జిల్లా అధ్యక్షులు కుంభాల రవీందర్,ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ , అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాల్వ లింగం, ఐ జెయు జాతీయ కౌన్సిల్ మెంబర్ యాడవరం భాస్కర్ గౌడ్,మానవ హక్కుల సంఘం మెంబర్ అహోబిలం వెంకటేశ్వర్లు,అన్నారు.శనివారం దుబ్బాక పట్టణంలో కత్తి కార్తీక పౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు కత్తి కార్తీక గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంధర్భంగా కత్తి కార్తీక గౌడ్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా గర్భిణీ స్త్రీలకు మహాలక్ష్మి కానుక, తొలిసురు ఆడ బిడ్డకు ఫిక్స్ డిపాజిట్ బాండ్లుతో పాటు ఆర్థిక సహాయ సహకారాలు అందించడంలో ఆమె విశేష జనాదరణ పొందుతుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, సచిన్, కర్ణాకర్ శ్రీనివాస్, నవీన్ రాజు, నక్క బాలరాజ్, కుర్ర సుధాకర్, శేఖర్, ప్రసాద్, మహేందర్, తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా కార్యదర్శి మూర్తి నరేష్ రెడ్డి, సెక్రటరీ భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బండమీది మల్లయ్య దుబ్బాక పరశురాములు, గుర్రాల శేఖర్ ,తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు



మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీ సూరి కృష్ణ గారు నిర్వహించి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో, పెద్దలను గౌరవిస్తూ, చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థుల కు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజేప్పుతూ సమాజానికి ఆదర్శవంతంగా, ఉపయోగకరంగా ఉండాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్ గారు, న్యాయవాదులు విజయ్ కుమార్ గారు, రాఘవేందర్ నాయక్ గారు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క నిరుపేదలు లేబర్ ఇన్సూరెన్స్ సద్వినిగం చేసుకోవాలి

* ఇకనుండి లేబర్ కార్డు కోసం సంగారెడ్డికి పోయే అవసరం లేదు
* అన్ని సేవలు ఖేడ్ లేబర్ ఆఫీస్ లోనే ఉంటాయి
* అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గిరి రాజ్



**నారాయణఖేడ్:** లేబర్ కార్డు ఉన్నవారు అన్ని సేవలు నారాయణఖేడ్ ప్రాంత లేబర్ ఆఫీస్ లోనే సేవలు పొందవచ్చని సంగారెడ్డికి పోయే అవసరం ఇకనుండి ఉండదని అని నారాయణఖేడ్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గిరిరాజు అన్నారు. శనివారం పట్టణంలోని లేబర్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ గతంలో లేబర్ కార్డు కావాలన్నా సంగారెడ్డికి వెళ్లి దాదాపు రూ.1000 ఖర్చు చేసుకొని లేబర్ కార్డు పొందేవారని ఇక నుండి ఆ సమస్య ఉండదని, అన్ని సదుపాయాలతో మన ప్రాంత ఆఫీస్ లోనే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్మికుల కోసం ఇక్కడే కొత్త కంప్యూటర్, ఒక ఆపరేటర్ పెట్టుకొని అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. లేబర్ కార్డు ఉన్నవారు ఎవరైనా ఆకస్మిక మరణం చెబితే వారికి క్లైమ్ చేయబడుతుందని, యాక్సిడెంట్లు, ప్రసూతి, మ్యారేజ్ గిఫ్టు, రేషన్ కార్డు ఉన్నవారు కొత్త కారుడు విషయం కొరకు అప్లై చేసుకో చేసుకోవడం కొరకు అన్ని సదుపాయాలు లభిస్తాయని అన్నారు. ఎవరికి ఒక్క రూపాయి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రతి ఒక్క తెల్ల రేషన్ కార్డును వారు ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.



## ప్రమాదాలకు నిలయంగా.. జాతీయ రహదారి

* తాళ్ల జనార్ధన్ గౌడ్ బిఎస్పి నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)** మెదక్-హైదరాబాద్ జాతీయ రహదారి 765 డి ప్రమాదాలకు నిలయంగా మారుతుందని బహుజన సమాజ్వాది పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల జనార్దన్ గౌడ్ అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ మెదక్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ప్రతిరోజు ప్రమాదాలు పెరుగుతున్నాయి.ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడుతున్నారు.పోలీస్ శాఖ అధికారులు పలుమార్లు అనేక విధాలుగా హెచ్చరించిన వాహనదారులు నిబంధనలు పాటించకపోవడంతో నిత్యం ప్రమాదాల్లో ప్రాణానష్టం జరుగుతుంది.రోడ్డు ప్రమాదాల్లో వయసుతో సంబంధం లేకుండా జీవితాలు అర్ధాంతరంగా ముగుస్తున్నాయి.సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అటవీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదాన్ని ఉద్దేశించి మాట్లాతూ నర్సాపూర్ నుండి గుమ్మడిదల వరకు అటవీ ప్రాంతంలోని మూలమలుపుల కారణంగా పదుల సంఖ్యలో ప్రమాదాలు సంభవించడం వలన ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మృతి చెందిన వారి కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. జాతీయ రహదారి నిర్వాహక అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్వాది పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

## శబరిమలై కి బయలుదేరిన అయ్యప్ప స్వాములు...



**మనోహరాబాద్, జనవరి 04 ( ప్రజాజ్యోతి)** కఠోరమైన నియమ నిబంధనలతో మండల దీక్ష పూర్తి చేసుకొని ఈ శనివారం,జగ్గ ప్రభాకర్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో, శ్రీ కాలకంటి బంగారమ్మ అమ్మవారి ఆలయంలో ఈరుముడి కట్టుకొని శబరిమల శ్రీ అయ్యప్పకు ఈరుముడి సమర్పించి స్వామి వారిని దర్శించుకొనడానికి బయలుదేరడం జరిగింది. గత 20 సవస్తరములుగా ( సుమారు 06 సం: సివిల్ దర్శనం, 14 సం.ల నుండి అయ్యప్ప మాలలో)స్వామి వారి దర్శనానికి వెళ్లడం జరుగుతుంది. స్వామి వారి దీక్ష తీసుకోవడం వలన శారీరక రుగ్మతలతో పాటు మానసిక రుగ్మతలు తొలగుతాయని నా పూర్వకంగా తెలియజేస్తున్నాను. కాబట్టి ఓపిక తెచ్చుకొని ప్రతివారును తప్పకుండా మాలధారణ చెయ్యాలని కోరుతున్నాను. ఈరుముడి కట్టుకున్న వారిలో కాసం రంజిత్ రెడ్డి గారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పురం. గిరిధర్ గురు స్వామి, కనిగిరి రవి, తుమ్మల రాజు గురు స్వాములు, ఐలేష్ యాదవ్, నత్తి బాలరాజ్,బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సాయి బాబా,శ్రీని వాస్ గౌడ్,గుజ్జుల స్వామి.



# పింఛన్ కి వెళ్లి మోసపోయాను

## వృద్ధురాలు ఆవేదన

## వృద్ధురాలు వేలిముద్రలను తీసుకొని భూవివాదాలకు వాడుతున్న జి.డి.ఎస్ తులశమ్మ

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 04 :**
పింఛన్ పేరుతో వృద్దురాలును జి.డి.ఎస్ తులశమ్మ మోసం చేసిన ఘటన చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.పింఛన్ ఇస్తామని తులశమ్మ,జైపాల్ రెడ్డి జోగు లక్ష్మమ్మ వయసు (69) సంవత్సరాల నిరక్షరాసురాలైన ఆమెను





వేలిముద్రలను బాండ్ పేపర్ల పై,వైట్ పేపర్ల పై తీసుకొని భూమి వివాదాల కోసం ఉపయోగించడానికి తనకు సంబంధించిన వ్యక్తుల దగ్గర డబ్బులు తీసుకుని అట్టి వేలిముద్రలను ఉపయోగించడానికి ప్రయత్నం చేశారు.ఇట్టి విషయం లక్ష్మమ్మ నివాసనికి వెళ్లి కుటుంబ సభ్యులతో చెప్పడంతో జోగు వెంకటమ్మ తులశమ్మ ,జైపాల్ రెడ్డి దగ్గరికి వెళ్లి అడగగా సమాధానం చెప్పకపోవడంతో పాటు వెంకటమ్మను,లక్ష్మమ్మను కులం పేరుతో దూషిస్తూ దుర్భషలడరు.అంతేకాకుండా వృద్దులకు,వికలాంగులకు పింఛన్ డబ్బులు సమయానికి ఇవ్వకపోగా డబ్బుల కోసం వచ్చిన వృద్ధులతో అసభ్యకరంగా మాట్లాడడం జరుగుతుందన్నారు.తన సొంత ఇంటిలోనే పింఛన్ డబ్బులు ఇస్తుందన్నారు.ఒకే నెలలో రెండు మూడు నెలల పింఛన్ డబ్బులు ఇచ్చి అందులో నుండి సగం తీసుకుంటుందని వాపోతున్నారు.ఇప్పటికైనా పై అధికారులు స్పందించి మాకు న్యాయం చెయ్యాలని బాధితులు కోరుతున్నారు.

# వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకే ఎలక్ట్రానిక్ బైకులు వాడుకలోకి

## -ఎలక్ట్రికల్ వాహనాల కాలం రానుంది

## -చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**తాండూర్ జనవరి 4 ప్రజా జ్యోతి :-**
ప్రస్తుతం రోజురోజుకు పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఎలక్ట్రానిక్ వాహనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర రెడ్డి పేర్కొన్నారు.శనివారం రోజు తాండూరు పట్టణంలో బిజెపి మండల మాజీ






అధ్యక్షుడు షేకాపురం ఆంజనేయులు ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ వాహనాల షోరూంను అయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కూడ రాబోయే తరాలలో అత్యధికంగా ప్రజల వినియోగించే వాహనాలలో ఎలక్ట్రికల్ వాహనాలే ఉపయోగంలోకి వస్తాయని చెప్పారు. మనదేశంలో వాయు కాలుష్యాన్ని నియంత్రించే లక్ష్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ దిశా నిర్దేశం చేశారని గుర్తు చేశారు. మన వంతు కూడా దేశ అభివృద్ధిలో భాగస్వాములమై వాయు కాలుష్యం లేని భారతదేశాన్ని చూడాలనే లక్ష్యంతో ముందుకెళ్దాం అన్నారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డిని పలువురు బిజెపి నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ తాండూర్ పట్టణ అధ్యక్షుడు మల్లేశం, బిఎస్ఎన్ఎల్ కమిటీ సభ్యులు గాజుల శాంతి కుమార్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# మహిళా మృతికి కారణమైన సాధన హాస్పిటల్ ను సీజ్ చేయాలి

## - యజమాన్యం, డాక్టర్ పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## - డియంహెచ్ఓ కు వినతిపత్రం సమర్పించిన ఏఐకేయంఎస్ నాయకులు

**పరిగి, జనవరి 04 (ప్రజాజ్యోతి):**
పరిగి పట్టణ కేంద్రంలో మల్టీ స్పెషాలిటీ పేరుతో కొనసాగుతున్న సాధన మల్టీ స్పెషాలిటీ



హాస్పిటల్ లో మహిళకు సరైన వైద్యం అందక డాక్టర్ల నిర్లక్ష్యంతో శుక్రవారం మరణించింది. ఈ సంఘటన పట్ల సమగ్రమైన విచారణ జరిపించి మహిళ మృతికి కారణమైన హాస్పిటల్ యజమాన్యం, డాక్టర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐకేయంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై మహేందర్, బి మల్లేష్ అన్నారు. జిల్లాలో సమగ్రమైన విచారణ జరిపించి సరైన అనుమతులు, సౌకర్యాలు లేకుండా మల్టీ స్పెషాలిటీ పేరుతో సేవలు అందిస్తున్న హాస్పిటల్స్ తోపాటు డాక్టర్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేయంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాములు, నాయకులు నర్సింలు, వెంకటయ్య పాల్గొన్నారు.

### క్యాబినెట్ సమావేశంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

తమ సేవలను గుర్తించి రెగ్యులర్ చేయాలని కామారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు మున్సిపల్ ఆఫీస్ నుంచి ర్యాలీగా వెళ్లి నిజం సాగర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి రోడ్డుపై బేటాయించారు ఉద్యోగులు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయమని స్కీమ్ అని సీఎం గారు అన్న మాటలను ఖండిస్తూ.. ఎన్నికల్లో ఇచ్చిన గత ప్రభుత్వంలో సమ్మె చేస్తున్నప్పుడు ఇచ్చిన హామీని సీఎం ,మంత్రులు మర్చిపోయి సాధ్యం కాదని చెప్పడం విడ్డూరమన్నారు. పంజాబ్, హర్యానా, సిక్కిం,జమ్ము కాశ్మీర్ హిమాచల్ ప్రదేశ్ ఇలాంటి ఇతర రాష్ట్రాలలో సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులర్ చేశారని తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు చెయ్యరని ప్రశ్నించారు.

# పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ పంపిణీ

**పరిగి, జనవరి 04 (ప్రజాజ్యోతి):**
ఇంటర్మీడియట్ 1996-98 బ్యాచ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, పరిగి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పరిగి మండలం






సాలిప్పల బాట తండా ప్రాథమిక పాఠశాల 48 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పరిగి మండల విద్యాధికారి వి.గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం.ఇ.ఓ. మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయడం గొప్ప విషయం అన్నారు. సేవా గుణాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. ప్రతి మనిషి వెంట వచ్చేది కేవలం మంచి చెడు మాత్రమేనని అది గమనించి ఇతరులకు సాయం చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగాలన్నారు.ఈ సందర్భంగా 1996-98 ఇంటర్మీడియట్ మిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ఇంటర్మీడియట్ మిత్రబృందం కన్వీనర్ ఈ. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మా మిత్రబృందం ఆధ్వర్యంలో సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంతకుముందు కొన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు మిత్రబృందం అన్నివిధాలుగా సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంత్ రావ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాకేష్, ఉపాధ్యాయులు ఖదీర్, పరిగి మండల పీఆర్టియు అధ్యక్షులు డి. బుగ్గయ్య, ఉపాధ్యాయులు నర్సిములు గౌడ్, జాంప్ల, ఇంటర్మీడియట్ మిత్రబృందం సభ్యులు మీర్ యూసుఫ్ అలీ, గౌస్ పాషా, కృష్ణ, సాయిలయ్య, సతీష్, మోహన్, శ్రీశైలం పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్లో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు 11 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలి

## - వేతనాలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు

## - గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్.

**పరిగి, జనవరి 04 (ప్రజాజ్యోతి):**
గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్లో పని చేస్తున్న ఏఎన్ఎం లకు 11 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర బిఆర్ గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఏఎన్ఎంల వేతనాలు త్వరలోనే విడుదల చేయాలని లేనియెడల రాష్ట్రమంతటా విద్యాసంస్థలు



అంబేద్కర్ సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఏఎన్ఎంలు గత సంవత్సరం నుండి దాదాపు 11 నెలల వేతనాలు రావడం లేదని కుటుంబ పోషణ భారంగా మారిందని నెలకు 22,750 రావలసిన జీతం సంవత్సరం గడుస్తున్నా రాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్లో పనిచేస్తున్నటువంటి ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి వెంటనే నిధులు విడుదల చేయాలని గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని కమిషనర్ కార్యాలయం తో పాటు సచివాలయంలో నీ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కార్యాలయంలో కూడా వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందని బంద్ చేసి నిరసనలు చేపడతామని ఏ ఎన్ యం లకు వేతనాలు చెల్లిస్తేనే వారు వారి విధులను సక్రమంగా నిర్వహిస్తారని వారి చేతుల్లోనే ఎంతోమంది విద్యార్థుల ఆరోగ్యం ఉంటుందని వారికే న్యాయం జరగకపోతె హాస్టల్లో విద్యార్థుల పరిస్థితులు ఐసీయూ కంటే దారుణంగా ఉంటాయని వాళ్లు చెరువా తీసుకోబట్టే విద్యార్థులు ఆరోగ్యంగా క్షేమంగా ఉన్నారని వాళ్ళకి ఇబ్బంది పెడితే విద్యాసంస్థలు సైతం బంద్ చేసి గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరవధికా సమ్మె చేయడానికి కూడా వెనుకాడమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం హనుమకొండ, వికారాబాద్ మహబూబాబాద్, రాజన్న సిరిసిల్ల, జనగాం, వరంగల్, సిద్దిపేట జిల్లాల నాయకులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# 100 బెడ్ల ఆసుపత్రి గా పరిగి సర్కారు దవఖాన

## - ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి 26 కోట్లు మంజూరు

## - పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యం - ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి

**పరిగి, జనవరి 04 (ప్రజాజ్యోతి):**
పరిగి ప్రభుత్వ ఆసుపత్రిని 30 బెడ్ల నుండి 100 బెడ్లకు మంజూరు చేస్తూ 26 కోట్ల రూపాయలకు టెండర్లను ప్రభుత్వం ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు అలాగే హాస్పిటల్ సూపర్నెంట్ తో కలిసి మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రిని 100 బెడ్ల ఆస్పత్రిగా పెంచడానికి పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ను కోరగా వారు నేడు హాస్పిటల్ నిర్మాణానికి 26 కోట్ల రూపాయలతో నిర్మాణానికి నిధులు మంజూరు చేసి టెండర్లు పిలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. త్వరలో అత్యాధునిక సాంకేతికతో పరిగి నియోజకవర్గ పేద ప్రజలకు వైద్యం అందించే విధంగా హాస్పిటల్ నిర్మాణం అలాగే మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఎమర్జెన్సీ తదితర సేవలు అందించడానికి అన్నవిధాలుగా ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని, అదేవిధంగా పరిగి షాద్నగర్ పరిగి వికారాబాద్ వయా నస్కల్ రోడ్లకు నాలుగు లైన్ల రోడ్లు గడిసింగాపూర్ రంగారెడ్డి పల్లి డబల్



రోడ్లుగా మార్చడానికి 340 కోట్లు మంజూరు అయినట్టు తెలిపారు. పరిగి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ లో మరో 5 సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

## -రైతు ప్రభుత్వములో సహకార సంఘాల సేవల విస్తరణ

## తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు జనవరి 4 ప్రజా జ్యోతి: -**
వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో మరో 5 నూతన వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. రైతు ప్రభుత్వంలో వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలను అందించేందుకు మరో ఐదు నూతన సహకార సంఘాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపామని చెప్పారు. శనివారం రోజు హైదరాబాదు నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ సత్తయ్య, వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్,సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గ పరిధిలోని బషీరాబాద్ మండలం కాశీంపూర్, యాలాల్ మండలం పగిద్యాల తాండూరు మండలం కరణ్ కోట్,పెద్దేముల్ మండలం మంబాపూర్, కోట్ పల్లి మండల కేంద్రంను ప్రత్యేక వ్యవసాయ సహకార సంఘాలుగా ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమ ప్రభుత్వములో రైతులకు మరింత అందుబాటులోకి సహకార సంఘాల సేవలను తీసుకువచ్చేందుకే మరో 5 సహకార సంఘాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిందన్నారు.

రైతుల కోసం నిరంతరాయంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి వివిధ సొసైటీల చైర్మన్లు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో డీసీఓ నాగలింగచారి,తాండూరు నియోజకవర్గంలోని వివిధ సొసైటీ చైర్మన్లు , ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రహదారుల అభివృద్ధికి సహకరించండి: ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

**కల్హే ర్, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర. ఆర్. అండ్ బీ.శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి . పుష్పగుచ్చాన్ని ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతంగా



అభివృద్ధి బీటి రోడ్ల కొరకు చాలా అవసరాలు ఉన్నాయి అని.నారాయణఖేడ్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు. పలు గ్రామాలకు ని. సరైన అనుకూలత త్వరలో అభివృద్ధి పనుల కొరకు సహాయ సహకారాలు అందిస్తామని తెలపడం జరిగింది. ఎమ్మెల్యే గారి వెంట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మొక్కలు ఉన్నారు.

### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**కల్హే ర్ 4. డిసెంబర్ ప్రజా జ్యోతి :**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని డాక్టర్ బి అంబేద్కర్ భవన్ సచివాలయంలో ఏ.



రేవంత్ రెడ్డిని. మరియు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి .శ్రీధర్ బాబుల తో ఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి శుక్రవారం కలిశారు. ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని చాలా వరకు రోడ్లు తాగునీరు. పరిశుభ్రత విద్య. యువకులకు ఉ పాధి. ఉపాధి కూలీలపై ఎక్కువ పని కాలం కావాలని. సరియైన రహదారు లేకపోవడం వంటి అంశాలపై.సీ.ఎం.ని విన్నవించారు . సంగారెడ్డి జిల్లాకు మంజూరైన నవోదయ పాఠశాలను నారాయణఖేడ్ లోఏర్పాటు చేయాలని సీఎం ను కోరినట్లు ఎమ్మెల్యే డాక్టర్ పట్టోల సంజీవరెడ్డి కోరినట్లు తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట..!!

## మహిళా సంఘాలకు 30 కోట్లు మంజూరు..!

## రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**నందిగామ, జనవరి 04(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ ప్రజా పాలనలో మహిళలకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయత్ రాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి





అనసూయ సీతక్క అన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని అప్పారెడ్డి గూడ, వీర్లపల్లి, చెగూర్ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షత సమావేశాని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యామ్ సుందర్ రెడ్డి, నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహ, మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, మంకాల శ్రీశైలం, ఆవుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు మహిళలు ఘన స్వాగతం..!

## అడుగడుగునా నీరాజనం పట్టిన మహిళలు

**నందిగామ, జనవరి 04 (ప్రజాజ్యోతి):**
రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం అప్పారెడ్డి గూడ, వీర్లపల్లి గ్రామంలో





పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు మంగళహార తులతో మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహా, మంకాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగం సంబంధించి రికార్డులు విచారణ చేపట్టిన అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)గౌతం రెడ్డి

**ధర్మపురి (జనవరి 04)ప్రజా జ్యోతి:**
ధర్మపురి మున్సిపాలిటీ కార్యాలయము నందు శనివారం రోజున అర్జీదారుడు సయ్యద్ అజ్మత్



అలీ గతంలో గ్రామపంచాయతీ ఆయంలో జరిగిన నిధులు దుర్వినియోగం పైన మాజీ సర్పంచ్ –ప్రస్తుత మున్సిపల్ చేర్మెన్ సంగి సత్తమ్మ,సంగి రాజశేఖర్ పైన చేసిన ఫిర్యాదు మేరకు విచారణ అధికారి గా జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు గౌతం రెడ్డి నిధుల దుర్వినియోగం సంబంధించి రికార్డులు విచారణ చేపట్టడం జరిగింది. ఈ విచారణలో మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్,అర్జీదార్ సయ్యద్ అజ్మత్ అలీ, సంగి సత్తమ్మ మున్సిపల్ చైర్ పర్సన్,సంగి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ పలు వైద్య పరమైన అంశాలపై మంత్రి తో చర్చించిన విప్ అడ్లూరి



**ధర్మపురి (జనవరి 04)ప్రజా జ్యోతి :**
రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను శనివారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబందించి పలు వైద్య పరమైన అంశాలపై వారితో చర్చించారు.

## శ్రీ సాయిరామ దేవాలయ హుండీల లెక్కింపు

**కోరుట్ల జనవరి 04 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయ హుండిలను లెక్కింపు జరిపినట్లు దేవాలయ



కార్యనిర్వహణాధికారి కె.కాంతారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయ హుండిలను విప్పి లెక్కించగా రూ. 2,69,099/- (అక్షరాల రెండు లక్షల అరవై తొమ్మిది వేల తొంభై తొమ్మిది రూపాయలు) నగదు సమకూరినట్లు తెలిపారు. మిశ్రమ బంగారం, మిశ్రమ వెండి కంసాలి లేనందున తిరిగి హుండీలోనే వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి ఎం.రాజమౌళి, పట్టణ పుర ప్రముఖులు, సేవా భక్తులు, దేవాలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టి ఎస్ ఆర్ టి సి రిటైర్డ్ అధికారుల సంఘం 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల , జనవరి 4, ప్రజా జ్యోతి:**
జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో టి ఎస్ ఆర్ టి సి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డైరీ,క్యాలెండర్



ను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆవిష్కరించారు తరువాత ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం 2025 టి ఎస్ ఆర్ టి సి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరించారు అనంతరం సంఘం స్థలం కేటాయించడం గురించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కంటాల రవీందర్, కార్యదర్శి కస్తూరి సత్తయ్య, ఆర్థిక కార్యదర్శి కంది రాజేశం ,రాష్ట్ర కార్యదర్శులు కస్తూరి సుధాకర్ ,పొట్లపల్లి సురేందర్రావు మరియు రీజనల్ కార్యదర్శి తోగటి గంగాధర్ మరియు కమిటీ జాయింట్ సెక్రెటరీ అనుమల సత్యనారాయణ, మోహన్, హకీమ్ ,సంతోష్ ,పల్లెల ప్రభాకర్ ,బాలరాజ్ ,రాజేందర్ దేవయ్య, కాంతం, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని మంజూరైన అభివృద్ధి పనులు 3 నెలలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సుల్తానాబాద్, జనవరి 4(ప్రజా జ్యోతి)**
సుల్తానాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను 3 నెలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టపల్లి, శివాలయం మెయిన్ రోడ్డు, పోలీస్ స్టేషన్ నుంచి జెండా వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో టి.యూ.ఎఫ్., ఐ.డి.సి, డి. ఎం. ఎఫ్. టి, ఎస్.డి.ఎఫ్ కింద మంజూరై చేపట్టిన రోడ్డు విస్తరణ, డ్రైయిన్ పనులు 3 నెలల కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూలిపోయే స్థితికి వచ్చినందున, నూతన భవనం మంజూరైందని, ప్రస్తుత విద్యార్థులను అనువైన మరో భవనానికి తరలించి పాత భవన తొలగింపు పనులు ప్రారంభించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ , ఎంపీడీవో దివ్యదర్శన్ రావు , ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే ధ్యేయంగా సిపిఐ శ్రేణులు పోటీ చేయాలి

### – సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి పిలుపు

**కోరుట్ల జనవరి 04 ప్రజాజ్యోతి ప్రతినిధి**
భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా విస్తృత కార్యకర్తల సమావేశం శనివారం రోజున సి ప్రభాకర్ భవన్ కోరుట్లలో జరిగింది ఈ సమావేశమునకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరుపేద ప్రజల పక్షాన వారి హక్కుల కోసం సంక్షేమ కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిందన్నారు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అర్హులైన పేదవారికి ఎలాంటి అంశం లేకుండా ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న వారికి ఆసరా పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా వ్యవసాయ కార్మికులకు ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలని లేకుంటే సిపిఐ పక్షాన పోరాటాలు చేస్తామన్నారు అలాగే ప్రభుత్వం సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పెంచిన కూలిరేట్ల జీవోను వెంటనే అమలు చేయాలని లేకుంటే నిరవధిక సమ్మెను ఫోటో సాగిస్తామన్నారు ప్రజల వెంట ఉండే పార్టీ నేతలను స్థానిక సంస్థలలో ప్రజలు గెలిపించాలని కోరారు ఈ నెలలో పార్టీ సభ్యత్వం పెంచాలని పాత సభ్యత్వం పునరుద్ధించాలని మండల కమిటీలు పట్టణ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని వచ్చే నెల 5న సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించాలని కోరారు



ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నేతలు వెన్న సురేష్ ,చెన్న విశ్వనాథం, ఏర్దండి భూమయ్య ,ఎండి మౌలానా, ముక్రం ఉస్మాన్ ,ఆక్రమ్, పాషా, సమీర్, కొక్కుల శాంత ,సుతారి రాములు, అన్నం రాధా, వెన్న మహేష్, కిరణ్ చెందవేని ,దశరథం, మునుగోరి హనుమంతు, భూమారెడ్డి ,సాంబార్ మహేష్, రామిల్ల రాంబాబు, నాగర్ గణేష్ ,దాసరి మనోహర్, చిట్యాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండి ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తాను

### – ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బిఎన్ రావు

**కోరుట్ల జనవరి 04 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల పట్టణ ఐబీ గెస్ట్ హౌస్ లో భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి నరేందర్ రావు (బిఎన్ రావు)



శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో చాలా దేశాలతో పోలిస్తే మన దేశంలో చదువుకున్న యువత అధికంగా ఉన్నారని మనకున్న వనరులను సద్వినియోగం చేసుకుంటే మన దేశం అన్ని రంగాల్లో ముందుకెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిరుద్యోగానికి గల కారణాలు గ్రామీణ పట్టణ ప్రాంతాల మధ్య అభివృద్ధి అసమానత కారణమని జీవన ప్రమాణ వ్యత్యాసాలు వివిధ రంగాల అవసరమైన ఆర్థిక పెట్టుబడుల లోపమే ఇందుకు కారణమన్నారు అధిక జనాభా విద్యా విధానంలో లోపం శిక్షణ నైపుణ్యం ఉద్యోగాల సేవల మధ్య సమన్వయ లోపం అసమానతకు కారణమని పరిమిత ఉద్యోగాల సృష్టి కి అధికంగా చదువుకున్న యువత ఇందుకు ముఖ్య కారణమని, నిరుద్యోగాన్ని తగ్గించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయాలని వ్యవసాయ ఉత్పత్తులను పెంచాలని అనుకూలమైన వ్యాపార వాతావరణాన్ని పెంపొందించాలన్నారు. అలాగే స్కిల్ డెవలప్మెంట్ అంకురాల ఏర్పాటుకు ఇంటర్ప్రెనర్షిప్ స్వాతంత్ర్య ఉద్యోగుల కు ఆర్థిక సహాయం సాంకేతిక నైపుణ్య శిక్షణ పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడం చిన్న గ్రామీణ పరిశ్రమల ప్రోత్సాహం ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రోత్సహించాలన్నారు. విద్య వైద్య రంగాన్ని అభివృద్ధి చేయడం వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించవచ్చున్నారు. ముఖ్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో హెల్త్ కేర్ జీవిత బీమా ఎనర్జీరంగం ఐటీ రియల్ ఎస్టేట్ వ్యాపారం ఉందన్నారు అలాగే ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు ఉన్న రంగాలలో మౌలిక సదుపాయాలు పవర్ అండ్ ఎనర్జీ వ్యవసాయం హెల్త్ కేర్, ఔషధరంగం తయారురంగం ఫైనాన్స్ రిటైల్, టూరిజం అండ్ హాస్పిటల్ వంటివి ఉన్నాయన్నారు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే 02 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు నాలుగు లక్షల ప్రైవేటు ఉద్యోగాలు కల్పనకు కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా అగ్రికల్చర్ హెల్త్ ఎడ్యుకేషన్ ఇన్ఫోటెర్స్ ప్రొడక్షన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ పవర్ అండ్ ఎనర్జీ స్మార్ట్ సిటీస్ టౌన్స్ డెవలప్మెంట్ వంటివి ఏర్పాటు చేయడం వల్ల ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు కావున తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి నరేందర్ రావుతో పాటు ఐఎంఏ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోరుట్ల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ వై అనుప్ రావు మెట్పల్లి ఐఎంఏ అధ్యక్షులు మెట్పల్లి పట్టణ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంగాసాగర్ డాక్టర్ మహదేవ్ కథలాపూర్ మండల మాజీ జెడ్పిటిసి నాగం భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కర్మానుసారమే జీవితంలో ఘటనలు

### – బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ

**కోరుట్ల జనవరి 04 ప్రజాజ్యోతి ప్రతినిధి**
ఎంతటి వారికైనా కర్మను తప్పించుకునే అవకాశం లేదని, కర్మానుసారమే మన జీవితంలో ఘటనలు చోటు




చేసుకుంటాయని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో 'అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం'లో భాగంగా శనివారం బ్రహ్మవైవర్త పురాణ సప్తాహ ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. సకల చరాచర సృష్టి కారకుడు బ్రహ్మ, లయ కారకుడు మహేశ్వరుడని, మధ్యలో మనం చేసిన కర్మానుసారమే అన్ని ఘటనలు జరుగుతాయన్నారు. సాంకేతికత ఎంత పెరిగినా, ప్రాచీన ఋషులు అందించిన విజ్ఞానమే అదంతా అన్నారు. వైద్య రంగంలో శస్త్ర చికిత్స పూర్వం మన మునులు మనకందించిన వరమన్నారు. ప్రాచీన కాలంలో ఋషులు చూపిన మార్గమే ప్రస్తుత ఆధునిక సాంకేతిక మార్గమని పలు విశేషాలను మహేశ్వరశర్మ సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు డాక్టర్ వేముల ప్రభాకర్, వనపర్తి చంద్రమోహన్, భోగ శ్రీధర్, మంచాల రాజలింగం, దొంతుల సుందరవరదరాజన్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయడం, చెత్త సేకరణ పక్కాగా జరగాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సుల్తానాబాద్ జనవరి 4(ప్రజా జ్యోతి)**
సుల్తానాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించి మున్సిపాలిటీ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై అధిక ప్రాధాన్యత కల్పించాలని, రోడ్లను శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై ఎక్కడ చెత్తా,చెదారం ప్లాస్టిక్ ఉండడానికి వీలులేదని కలెక్టర్ అన్నారు. పట్టణంలో ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలని, రోజు రోడ్లను శుభ్రం చేయాలని, పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరయ్యే విధంగా జాగ్రత్తలు పాటించాలని, వారి పనితీరును ప్రతిరోజు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీలో పన్నుల వసూలు అసెస్మెంట్ సమీక్షించుకొని 100 శాతం పన్నులు వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సుల్తానాబాద్ పట్టణ ప్రాంత పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ 97 శాతం పూర్తయిందని, పెండింగ్ సర్వే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ, డ్రైయిన్ల నిర్మాణం, జంక్షన్ అభివృద్ధి వంటి పనులు మార్చి 2025 లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.
అనంతరం జిల్లా కలెక్టర్ సుల్తానాబాద్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను పరిశీలించి నిర్మాణంలో ఉన్న తరగతి గదులను త్వరగా పూర్తిచేయాలని, పూర్తి చేసిన వెంటనే పిల్లలను తరగతి గదులకు తరలించాలని సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలో నూతనంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కాట్నపల్లి గ్రామ పంచాయతీలో



జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజా పాలనలో ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే జరపాలని అధికారులకు సూచించారు. కాట్నపల్లి గ్రామపంచాయతీలో ఎంపీడీవోలకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్ అప్ పని తీరు పరిశీలించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటన లో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ పోటీలలో కాంస్య పథకం

**చొప్పదండి, జనవరి 4 (ప్రజా జ్యోతి):**
హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో జరిగిన సి ఎం కప్ బాక్సింగ్ పోటీలలో రుక్మాపూర్ సైనిక్ పాఠశాల విద్యార్థి కే నరేష్ కాంస్య పతకం గెలుచుకున్నాడు. విద్యార్థిని, బాక్సింగ్ కోచ్ శ్రీకాంత్ ను పాఠశాల డైరెక్టర్ కల్నల్ కే సి రావు, ప్రిన్సిపాల్ జి కాళహస్తి, శ్రీనివాస్ ప్రమోద్ రాజు తదితరులు అభినందించారు.



## విద్యార్థులకు అప్పార్ కార్డు జనరేషన్ చేయాలి

**చొప్పదండి, జనవరి 4 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ ఆధ్వర్యంలో అప్పార్ కార్డు జనరేషన్ పైన మండలంలోని అన్ని పాఠశాల ల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి అర్హతల సర్టిఫికెట్లు అన్నీ కూడా ఒక బ్యాంక్ లాగా దీనిలో దాచుకోవచ్చని తెలిపారు. ఒకవేళ సర్టిఫికెట్లు పోగొట్టుకున్న సందర్భంలో ఆటోమేటిగ్గా ఈ పోర్టల్ నుంచి ఒరిజినల్స్ ని డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. దీనిని చాలా ముఖ్యంగా భావించి అందరు విద్యార్థులకు అప్పార్ కార్డు జనరేషన్ చేయాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. అప్పార్ ఏ విధంగా జనరేట్ చేసుకోవాలో ఏ ఎస్ ఓ మహేందర్ వివరించారు. మండలం లోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెగా ఇంజనీరింగ్ కంపెనీ గోదాములో చోరీ

**చొప్పదండి, జనవరి 4 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామ శివారులో గల మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ గోదాం లో 21,54,000 రూపాయల విలువైన సామాగ్రి చోరీకి గురైనట్లు ఎస్ ఐ గొల్లపల్లి అనూష తెలిపారు. సింగిల్ కోర్ రాగి వైర్లు, రాగి బస్ బార్లు తదితర సామాగ్రి గుర్తుతెలియని దొంగలు అపహరించారని ఎలక్ట్రో మెకానికల్ మేనేజర్ నేనావత్ గోపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వివరించారు.

## పారిశుద్ధ్య నిర్వహణ ను పకడ్బందీగా పర్యవేక్షించాలి

### రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ

**గోదావరిఖని , జనవరి 4(ప్రజాజ్యోతి)**
సూపర్ వైజరీ సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా పర్యవేక్షి%శీ%చాలని రామగుండం కమిషనర్ పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ),జె.అరుణ శ్రీ ఆదేశించారు.శనివారం



రామగుండం కార్పొరేషన్ లోని వివిధ ప్రాంతాలను సందర్శించారు.పారిశుద్ధ్య నిర్వహణ,అభివృద్ధి పనులను పరిశీలించారు.మల్కాపూర్ లోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ భవనాన్ని సందర్శించారు.2వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదు రాండమ్ చెక్ చేశారు.2 రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం లక్ష్మీ నగర్,కళ్యాణ్ నగర్ లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.కమిషనర్ వెంట రామగుండం కార్పొరేషన్ ఎస్ ఇ శివానంద్,అసిస్టెంట్ కమిషనర్ రాయలి%శీ%గు,ఇ ఇ రామన్ ఉన్నారు.

## బాడీ ఫ్రీజర్లు అందుబాటులోకి వచ్చాయి

### రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ

**గోదావరిఖని , జనవరి 4(ప్రజాజ్యోతి)**
మృత దేహాలను ఉంచే బాడీ ఫ్రీజర్లు మరమ్మత్తు చేయించి అందుబాటులోకి తీ స ు క ు వ చ్చి న ట్ల



రామగుండం కార్పొరేషన్ కమిషనర్ పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మూడు బాడీ ఫ్రీజర్లు ఉన్నప్పటికీ కొంతకాలంగా పని చేయడం లేదని,దీంతో అవసరమైన వారు ప్రయివేట్ వ్యక్తులను,ఇతర సంస్థలను ఆశ్రయిస్తూ వ్యయ ప్రయాసలకు గురవుతున్నారని పేర్కొన్నారు.తమ దృష్టికి వచ్చిన వెంటనే వాటిని మరమ్మత్తు చేయించి ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లు కమిషనర్ తెలిపారు.
బాడీ ఫ్రీజర్లు కావాలసినవారు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,చిరునామా తదితర వివరాలు సమర్పించి ఉచితంగా తీసుకువెళ్లవచ్చని తెలిపారు.ఫ్రీజర్ సేవలు పొందడానికి ఫోన్ నెం 9603 666 444,టోల్ ఫ్రీ నెంబర్ 18004257062 సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం

**చొప్పదండి, జనవరి 4 (ప్రజా జ్యోతి):**
ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం చొప్పదండి పట్టణానికి 56.50 లక్షల రూపాయిలు నిధులు మంజూరు చేసినందుకు గాను స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్యగౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, నాయకులు ముద్దం తిరుపతి గౌడ్, గుర్రంరాజేందర్ రెడ్డి, వొల్లాల కృష్ణహరి, దూస కైలాసపతి, మావురపు రాములు, మునిగాల సుధాకర్, తొడేటి డేవిడ్, నేరుమట్ల మల్లేశం, చిల్ల ఐలయ్య, నూనె చందు, ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, జాడి రాజు, పెద్ది శ్రీనివాస్, యామ తిరుపతి, మచ్చ రమేష్,గుంటి స్వరూప, పాలూరి ప్రసాద్, కొట్టే చంద్రయ్య, కనుమల్ల రాజశేఖర్, జహంగీర్, కళ్యానపు శ్రీనివాస్, రజాక్, ఎస్ కె మస్తాన్, గంగాధర్, గంగారాం, సోమిడి శ్రీనివాస్, విద్యాసాగర్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,అభిమానులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ బీసీల పక్షపాతి



**ఇల్లందు/ జనవరి 4, (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతి అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు అక్కిరాజు గణేష్ స్పష్టం చేశారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల కొరకు మాట్లాడే హక్కు, బీసీలపై సానుభూతి చూపెట్టడం కాంగ్రెస్ పార్టీకి తప్ప మరే పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మాజీ ప్రధానిలు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, యుపిఏ అగ్రనేత సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బీసీ కులాల చెందిన అభ్యర్థులను టిపిసిసి అధ్యక్షులుగా నియమించడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా ప్రస్తుత టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం బీసీ కూలానికి చెందిన వారేనని గుర్తు చేశారు.

## నిర్లక్ష్య ఉపాధ్యాయుడి పై కొరడా జళిపించిన ఎమ్మెల్యే. ..

**దమ్మపేట/ జనవరి04(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని మారుమూల గిరిజన పంచాయితీ అయిన పూసుకుంట లో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ శనివారం





పర్యటించారు. ఈ సందర్భంగా కొండరెడ్ల వ్యవసాయ ప్రగతి కోసం భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ ఎస్డీ ఎఫ్ పథకంలో భాగంగా ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన బోరు బావులను జారే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం అందజేస్తున్న ఈ పథకాల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించకుండా , పూర్తిస్థాయి లో వినియోగించుకోని అభివృద్ధి సాధించాలని జారే ఆకాంక్షించారు. నూతన సంవత్సర ప్రణాళికలో భాగంగా ఈ ఏడాది చివరికల్లా పూసుకుంట,కటుకూరు గ్రామాల ప్రజలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. అనంతరం గ్రామస్థుల అభ్యర్ధనమేరకు ఆకస్మికంగా కటుకూరు గ్రామంలోని పాఠశాలను సందర్శించిన ఆయన అక్కడి సమస్యల పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్థానిక ఉపాధ్యాయుడి తీరు పై జారే తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడి నిర్లక్ష్య ధోరణి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, సహకార సంఘం చైర్మన్ ఎల్లిన రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, యువజన అధ్యక్షులు కాకా రమేష్ , సీనియర్ నాయకులు శ్రీరాముల ప్రసాద్, మడకం రాజేష్, కొర్సా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ప్లెక్సీ ఆవిష్కరణ..

**దమ్మపేట/జనవరి04(ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని గండుగులపల్లి లోగల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చే విద్యాసంవత్సరం ప్రభుత్వ



గురుకులాల్లో ఇంగ్లీష్ మీడియం విద్యను 5వ తరగతి నుంచి అభ్యసించడానికి ముందుగా నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ గోడపత్రికలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

# పాల్వంచలో భారీ చోరీ

### రూ.30లక్షలు విలువ చేసే సిగరెట్ కాటన్లను అపహరించుకుపోయిన దొంగలు

**కొత్తగూడెం/ కలెక్టరేట్, జనవరి 4 (ప్రజాజ్యోతి) :** పాల్వంచ పట్టణంలోని టిటిడి కళ్యాణమండపం రోడ్లో ఉన్న ఐటిసి డిస్ట్రిబ్యూటర్స్ డిఎంఆర్ ఎంటర్ ప్రైజెస్ లో భారీ చోరీ జరిగిన సంఘటన శనివారం వెలుగు చూసింది. ఇందుకు సంబంధించిన వివరలు పోలీసులు, షాపు యజమాని పవన్ మనియార్ తెలిపిన ప్రకారం ఈవిధంగా ఉన్నాయి. శుక్రవారం రోజుమాదిరిగా తన షాపును మూసివేసి ఇంటికి వెళ్లగా, శనివారం ఉదయం షాపు యజమాని షాపు వద్దకు రాగానే షెటర్ తాళాలు పగులగొట్టివున్నాయి. దీంతో షాపు యజమాని పట్టణ పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ సుమన్, రాఘవయ్యలు తన సిబ్బందితో ఎంటర్ ప్రైజెస్ వద్దకు చేరుకొని చోరీ జరిగిన సంఘటనను పరిశీలించారు. అదేవిధంగా డాగ్ స్క్వాడ్ను కూడా రప్పించి తనిఖీ చేయించారు. షాపులో సిసి కెమెరాలు ఉన్నప్పటికీ గుర్తు తెలియని వ్యక్తులు సిసి కెమెరా వైర్లను కట్చేసి షాపులోకి ప్రవేశించి రూ.30లక్షలు విలువ చేసే సిగరెట్ కాటన్ బ్యాగులను అపహరించుకుపోయినట్లు షాపు యజమాని గుర్తించి పట్టణ పోలీసులకు తెలిపారు. దీంతో షాపు యజమాని మనియార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# జాతీయస్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ లో సింగరేణి పాఠశాల విద్యార్థి ప్రతిభ

**ఇల్లందు/ జనవరి 4, ( ప్రజాజ్యోతి) :** ఆర్బివిపి సోనిపట్ హరియణ రాష్ట్రంలో డిసెంబర్ 26 నుండి 31 వరకు జాతీయ స్పోర్ట్స్ యూనివర్సిటీ రాయ్ ఆవరణంలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్



లో ఇల్లందు సింగరేణి పాఠశాల విద్యార్థి వరుణ్ కోమల్ ప్రతిభ కనబరిచాడు. శనివారం జిఎం వీసం కృష్ణయ్య ఆ విద్యార్థిని, అటల్ థింకర్ లాబ్ ఇంచార్జ్, గైడ్ టీచర్ ఎం. విష్ణు ప్రియ, జాతీయ సైన్స్ ప్రదర్శన క్యాంపు ఎస్కార్ట్ ఏ. శ్రీనివాసరావులను అభినందించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల విద్యార్థి టి.వరుణ్ కోమల్, గైడ్ టీచర్ విష్ణు ప్రియ ఆధ్వర్యంలో స్మార్ట్ అగ్రికల్చర్ రోబోతో విత్తనాలు నాటడం, నేల చదును చేసి నేలకు అవసరమైన ఫెర్టిలైజర్ పిచికారి, నేల తేమ శాతం గుర్తించి నీటి సాగుబడి తెలుసుకోవడం కోసం యంత్రము మూడు వ్యవసాయ పద్ధతులను ఉపయోగించుకోవటానికి నూతన వ్యవసాయ పద్ధతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం తో ఉపయోగపడే వ్యవసాయ ఉత్పత్తికి అవసరమైన సాంకేతిక టెక్నాలజీని రూపొందించి ఆవిష్కరించడం జరిగిందన్నారు. జిల్లా,



రాష్ట్ర, దేశస్థాయిలో జరిగిన జాతీయ స్థాయికి జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతి రాజు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఇల్లందు సింగరేణి పాఠశాల ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఈ ప్రదర్శనలో ప్రశంస పత్రం, నూతన బాల శాస్త్రవేత్తగా సైన్స్ ఎగ్జిబిషన్ ట్రోఫీ అవార్డుతో సర్టిఫికేట్ ట్రాక్ షూట్ వాటర్ ప్లాస్కో బహుమతులు పొందడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జివి. మోహన్ రావు, ప్రధానోపాధ్యాయులు బొల్లిపో శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాసరావు, ప్రాజెక్టు గైడ్ టీచర్ విష్ణు ప్రియ, కో గైడ్ టీచర్ ధనలక్ష్మి, ఎస్కార్ట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిశెట్టి వెంకటేశ్వరరావుకు అరుదైన గౌరవం

### సర్టిఫికెట్ తో పాటు గోల్డ్ మెడల్ ప్రధానం.

**జూలూరుపాడు/జనవరి 4 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన మండల ఎడ్యుకేషన్



విశ్రాంత అధికారి మద్దిశెట్టి వెంకటేశ్వరరావు సత్కారాలు వరిస్తున్నాయి ఈ క్రమంలోమద్దిశెట్టి వెంకటేశ్వరరావుకు మరో డాక్టర్ అవార్డు 24.12.2024 ఆదివారం మధ్యాహ్నం హైదరాబాదులో జరిగిన సన్మాన సభలో అవార్డు ప్రధాని జిల్లా ప్రాంతీయం భాస్కర్ థియేటర్ లో జరిగిన సన్మాన సభలో మద్దిశెట్టి వెంకటేశ్వరరావుకు అమెరికా గవర్నమెంట్ డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ వారు డాక్టర్ ఎమోస్ జేమ్స్ పిహెచ్డి చాన్సర్, డిఐవియు ఇండియన్ డాక్టర్ కే పాల్ శామ్యూల్ పిహెచ్డి, చైర్మన్ డిఎయుఎస్ఏ డాక్టర్ కింగ్ ది మెయిన్ వైస్ ప్రెసిడెంట్ డిఏయూ ఇంగ్లాండ్ డాక్టర్ సిరీస్ పిహెచ్ ఆఫ్రికా వారు డాక్టర్ సర్టిఫికెట్ తో పాటు గోల్డ్ మెడల్ మెమెంటో తో డాక్టర్ ని ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన సభలో రామకృష్ణ గౌడ్, ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్, సినీ నటుడు శశి , ముంతాజ్, కిరణ్, రుద్రా, స్టూడియో శ్రీనివాస్, హలో ప్రసాద్, మెగా ఎంటర్ప్రైజెస్ అభినేత్రి శిరీష రెడ్డి, సినిమానటులు పాల్గొన్నారు. విద్యా రంగంలో ఉపాధ్యాయుని పాత్ర అనే అంశంపై డాక్టర్ లభించినందుకు నాకు చాలా ఆనందంగా ఉందని డాక్టర్ వెంకటేష్ పత్రికలకు తెలియజేశారు. డాక్టర్ ఎమోస్ జేమ్స్ పిహెచ్డి క్యాన్సిలర్ డి ఏ యు ఇండియా సార్ ని ప్రత్యేకంగా అభినందించారు.

# అంగన్వాడీ కేంద్రాలకు వేయింగ్ మిషన్ అందజేసిన బాణాల

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

నగర కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ బాణాల లక్ష్మణ్ అనిత దంపతుల కుమార్తె బాణాల గాయత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని 46వ డివిజన్ లోని అంగన్వాడీ కేంద్రానికి వేయింగ్ మిషన్ అందజేయడం జరిగింది.ప్రతి సంవత్సరం యొక్క పిల్లల పుట్టిన రోజులకి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అలవాటుగా పెట్టుకున్నారు ఈ సంవత్సరం కూడా ఈ యొక్క వేయింగ్ మిషన్ (బరువు కొలమాని)ని అంగన్వాడి కేంద్రానికి ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క వేయింగ్ మిషన్ వల్ల చిన్న పిల్లలు మరియు బాలింతలు వారి యొక్క ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవడానికి ఎంతగానో దోహదపడతాయి, వారి యొక్క ఆరోగ్య పరిస్థితులు మరింత మెరుగుపరచుకోవడానికి ఉపయోగపడతాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. చిన్నపిల్లలు బాలింతలు వారి యొక్క ఆరోగ్య పరిస్థితులు ఆహారపు స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి, ఇంకా మెరుగైన పౌష్టికాహారం అందించడానికి ఇలాంటి పరికరాలు ప్రయోజనకరంగా ఉంటాయి అనే సదుద్దేశంతో ఈ యొక్క పరికరం అందించడం జరిగిందని అన్నారు.. మీరు చూపిస్తున్న ప్రేమ అభిమానాలు వెలకట్టలేనివని , ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉండి మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటాననికి అన్నారు.. ఈ కార్యక్రమం లోఅంగన్వాడీ టీచర్ పూసా రేణుక,బస్వ శ్రీలత, ఆయా మణెమ్మ తో పాటు మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, కురుమ సంఘం నగర అధ్యక్షులు దేవర వెంకన్న, కాటం కొమరయ్య, జెట్ట కృష్ణయ్య, దదవాయి సంఘం కోశాధికారి



సూదగాని మల్లికార్జున్, షేక్ జహీర్,46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు (బీసీ సెల్) తుపాకుల మధు, లక్ష్మీ నారాయణ రెడ్డి గారు, మైసా పృథ్వీ రాజ్, బండ రవి, మరాఠీ బీరేష్, ఎమ్మ రామకృష్ణ,ఆరురి నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రేగు రవీందర్ మరియు అంగన్వాడీ కేంద్ర విద్యార్థులు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ తండాలో ఘనంగా అయ్యప్పల ఇరుముడి.

**కారేపల్లి,జనవరి 04,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండ రామాలయంలో 41



రోజుల పాటు దీక్ష ముగించుకొని శనివారం ఆంజనేయస్వామి దేవాలయం వద్ద గురు స్వామి బానోత్ లింగ స్వామి ఆధ్వర్యంలోఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.స్థానిక నాయకులు పోలంపల్లి మాజీ సర్పంచ్ బద్రునాయక్,ఆలోత్ ఈశ్వరి నందరాజు,ఏ ఈ మోతిలాల్,మాజిసర్పంచ్ బన్సీలాల్ లు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని,అయ్యప్ప స్వామికి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేసి,ఆ స్వామి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియమ నిష్టలతో 41 రోజులపాటు దీక్షలు చేసిన అయ్యప్ప మాలధారులు ఎంతో అదృష్టవంతులని,ఆ స్వామి కరుణా కటాక్ష వీక్షణాలు ఎల్లవేళలా అందరిపై ఉంటాయని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,స్థానిక ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు కాపాడండి

**కారేపల్లి, జనవరి4,ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రములో గల ప్రభుత్వ స్థలాలు ప్రజా ప్రయోజనం కోసం వినియోగించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సింగరేణి మండలానికి చెందిన తురక నారాయణ శనివారం మండల తహశీల్దార్ సంపత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ కారేపల్లి గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు అనేకమంది ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కారేపల్లి లో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని. ఉన్న స్థలాన్ని కాపాడాల్సిన బాధ్యత గ్రామస్తులతో పాటు అధికారుల పైన ఉందన్నారు. ఏళ్ళ తరబడి బీసీ విద్యార్థులకు హాస్టల్ లేక అద్దె భవనంలో సాగుతుంటే ఇటీవల కాలంలో ప్రభుత్వ స్థలంలో బీసీ హాస్టల్ నిర్మాణం కోసం ప్రతిపాదన పంపించగా ప్రభుత్వం సదరు స్థలాన్ని బీసీ హాస్టల్ కు కేటాయిస్తున్నట్లు ఇప్పటికే బోర్డు పెట్టిందన్నారు. అయినా ఆ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని ప్రభుత్వాధికారులు అడ్డుకొని గ్రామములోని ప్రజలందరి అవసరాల కోసం ఉపయోగపడే విధంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ స్థలాలతో పాటు పంచాయతీ బావి, పరిసర స్థలాలను సైతం పరిరక్షించేందుకు



చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జార్జ్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్యకు నివాళులర్పించిన నల్లమోతు మోహన్ రావు

**తల్లాడ, జనవరి 4 ( ప్రజా జ్యోతి న్యూస్ ):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ సీని యర్ నాయకులు, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు శనివారం సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు విజయ్ ను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం పార్టీ నాయకులు పులి వెంకట నరసయ్య, తాళ్లూరి రాములు, తదితరులు ఉన్నారు.




# "ఆల్ ఇండియా డిమాండ్ డే" ను జయప్రదం చేయండి

### సిపిఐఎంఎల్ మాస్ లైన్ పిలుపు

**దమ్మపేట/ జనవరి04 (ప్రజాజ్యోతి):** అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ స్థాయి సమావేశం మండల కేంద్రంలోని ఎంఎల్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగింది. సిపిఐ ఎంఎల్ పార్టీ మండల కార్యదర్శి పందూరి వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, పార్టీ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ రావు లు ముఖ్య అతిథులుగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య రైతు కూలీలు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కార డిమాండ్ లను ప్రచారంలోకి తీసుకురావడానికి అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతియేటా జనవరి 9వ తారీఖున ఆల్ ఇండియా డిమాండ్ డేను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిమాండ్ డే గోడ పత్రికలను ఆవిష్కరించిరు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము, ఏఐయూకేఎస్ డివిజన్ కార్యదర్శి నకిరగంటి నాగేశ్వరరావు, యర్రగొర్ల రామారావు, కంగాల వెంకటేష్ తధితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

**ఇల్లందు/ జనవరి 4, ప్రజాజ్యోతి :** ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను సూచించారు. శనివారం జనవరి 1 నుంచి 31 వరకు రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా




ఎస్పి ఆదేశాల మేరకు కొత్త బస్టాండ్ వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటో డ్రైవర్లు అతివేగంగా, అజాగ్రత్తగా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలని, ఆటోలకు ఆర్సి బుక్, ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయవద్దన్నారు. హెల్మెట్ లేకపోవడం వల్ల ఏమైనా ప్రమాదాలు జరిగితే ప్రాణ నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు సందీప్ కుమార్, నాగుల్ మీరా పఠాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చాలా అవసరం

**కారేపల్లి,జనవరి 04,ప్రజా జ్యోతి:** విద్యతో తోపాటు విద్యార్థులకు క్రీడలు అవసరమని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే. రవిబాబు అన్నారు.శనివారం సింగరేణి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. సీఎం కప్ క్రీడల్లో జిల్లా,రాష్ట్రస్థాయిలో బహుమతిని పొందిన జయంత్ కు కళాశాల ప్రిన్సిపాల్ కే.విజయ కుమారి ప్రోత్సాహక బహుమతిని కే.రవిబాబు



చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని బయటకు తీసేందుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహించిందన్నారు. ప్రభుత్వం క్రీడాకారులను గుర్తించేందుకు ఇలాంటిహోశక్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు.క్రీడలతోపాటు చదువుల్లో రాణించి తల్లిదండ్రుల ఆశయాలకు అనుకూలంగా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 10వేల ఆర్థిక సాయం

**కారేపల్లి,జనవరి 4,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన కోయిల



రాములు ఇటీవల ఆరోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాదారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దంపతులు బాగం రూప నాగేశ్వరరావు వారి కుటుంబానికి శనివారం పదివేల రూపాయలను గుగ్రం కిట్టు చేతుల మీదుగా అందజేశారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగండ్ల సీతయ్య,తాళ్లూరి రాంబాబు, ధారావత్ మంగీలాల్,అజ్మీర సుక్య,నిదిగొండ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి మహిళా మృతి

**కారేపల్లి, జనవరి4, ప్రజా జ్యోతి:** సింగరేణి గణనాయక మండల పరిధిలోనిజైత్రంతండాలోని జాటోతు రాణి ఈనెల రెండో తారీఖున గడ్డి మందు తాగి వీ కేర్ హస్పిటల్ కొత్తగూడెంలో ట్రీట్మెంట్ తీసుకొని ఈరోజు ఉదయం మెరుగైన చికిత్స నిమిత్తము ఖమ్మం తీసుకెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయింది. మృతురాలి తండ్రి గుగులోత్ లాలియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కారేపల్లి ఎస్సై ఎన్. రాజారామ్ తెలిపారు.



# జర్నలిస్టు బీంరావు గుండె పోటుతో హఠాన్మరణం

**బౌతిక కాయానికి నివాళు లర్పించిన జర్నలిస్టులు**

**మంచి జర్నలిస్టు మిత్రుడిని కోల్పోయాం**

**టీడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

హైదరాబాద్, (ప్రజాజ్యోతి): సీనియర్ జర్నలిస్టు ఎన్ సీ బీంరావు యాదవ్(60) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. హైదరాబాద్ లోని ముషీరాబాద్ కేంద్రంగా ఆయన వివిధ పత్రికల్లో దాదాపు మూడు దశాబ్దాల పాటు విలేకరిగా పనిచేశారు. ప్రధానంగా ఆంధ్రజ్యోతి,ఈనాడు పత్రికల్లో చాలాకాలం పనిచేసిన బీంరావు స్థానిక ప్రజా సమస్యలపై వార్తలు,కథనాలు రాసి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. మంచి వ్యక్తిత్వం, పట్టుదల, అందరితో కలివిడిగా ఉండే బీంరావు హఠాన్మరణం దిగ్భ్రాంతిని కలిగించింది. శుక్రవారం సాయంత్రం వరకు చురుగ్గా ఉన్న బీంరావు శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో మౌలాలిలోని ఆయన ఇంట్లో హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య, ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. బీంరావు బౌతిక కాయానికి సాయంత్రం మౌలాలిలో అంత్యక్రియలు జరిగాయి.



### బీంరావుకు పలువురు జర్నలిస్టుల సంతాపం

జర్నలిస్టు బీమ్ రావు మరణవార్త తెలియగానే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మౌలాలిలోని ఆయన ఇంటికి వెళ్లి బీంరావు బౌతిక కాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన బీంరావుతో తనకున్న సాన్నిత్యాన్ని గుర్తు చేశారు. ఆంధ్రజ్యోతిలో తనతో పాటు పని చేశాడని, తనకు మంచి మిత్రుడని మామిడి సోమయ్య తెలిపారు. బీంరావు హఠాన్మరణం చెందడం చాలా బాధాకరమని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని పేర్కొంటూ, బీంరావు మృతికి సంతాపం, అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీంరావు బౌతిక కాయానికి గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్,ముషీరాబాద్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నాయకులు సీహెచ్ వీరారెడ్డి, కనకరాజు, సాగర్,రాంరెడ్డి, నాగరాజు, తెలంగాణ జన సమితి గ్రేటర్ అధ్యక్షుడు నర్సయ్య తదితరులు నివాళు లర్పించారు.

### బీంరావు మృతికి దత్తాత్రేయ సంతాపం

సీనియర్ జర్నలిస్టు ఎన్ సి భీం రావు యాదవ్ మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు. భీం రావు మరణ వార్త తనకు తీవ్ర దుఃఖాన్ని కలిగించిందని, గత మూడు దశాబ్దాలుగా ఆయన పాత్రికేయ రంగంలో విశేష సేవలందించారని, ముషీరాబాద్ నియోజకవర్గంలో అనేక సమస్యలు తన వార్తా కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషిచేశారని తెలిపారు.భీం రావు మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటు అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

భీం రావు మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నానని, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని, అలాగే ఈ కష్టకాలంలో బాధను తట్టుకోవడానికి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు దత్తాత్రేయ తెలియజేసారు.

# రోడ్డు నిర్మాణం పూర్తయ్యేదెన్నడో?

**గుంతల మయంగా మారిన కప్పాడ్ టూ రాయికోడ్ రోడ్డు**

**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు**


జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రం నుండి కప్పాడ్ వెళ్లే రహదారి గుంతల మయంగా మారి ప్రయాణానికి ఇబ్బంది కరంగా మారింది. ఈ రోడ్డుపై



ప్రయాణించాలంటే వాహన దారులు ప్రాణాలను అరచేతిలో పెట్టు కొని ప్రయాణించాల్సి వస్తుంది. వర్షా కాలం లో రోడ్డును త్రవ్వి కంకర వేసి కొన్ని రోజులలో దాంబర్ వేసి పూర్తి చేస్తారను కుంటే, కంకర వేసి వదిలేశారు. ఇప్పుడు రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డుపై వేళ్తే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది. ఏదైనా పెద్ద వాహనం ప్రక్కనుంచి వెళ్తే దుమ్ము. లేచి ద్విచక్ర వాహనదారు లైతే చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. పెద్ద వాహనాల టైర్ల కింది నుండి ఏ రాయి వచ్చి ఎప్పుడు తగులు తుందొనని ద్విచక్ర బయపడున్నారు. ఇప్పటి కైనా నాయకులు, అధికారులు, స్పందించి రోడ్డును నిర్మించి ప్రయాణికుల ఇబ్బందు లను తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు.

## పడిపోయిన విద్యుత్ స్తంభం

- నిరుపయోగంగా ట్రాన్స్ ఫార్మర్
- నిలిచిన విద్యుత్ సరఫరా వాడి పోతున్న పంటలు
- రెండు నెలలుగా అన్నదాతల అవస్థలు
- పట్టించుకోని అధికారులు



జహీరాబాద్, జనవరి 04( ప్రజా జ్యోతి న్యూస్ ) ఝరాసంగం మండలంలోని బొప్పన్ పల్లి గ్రామ శివారులో 11 కేవీ విద్యుత్ స్తంభం పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి గత రెండు నెలలు గా ట్రాన్స్ ఫార్మర్ నిరుపయోగంగా మారింది. ట్రాన్స్ ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వ్యవసాయ విద్యుత్ బోర్ల మోటార్లు పనిచేయడం లేదు. ట్రాన్స్ఫారం కింద బోర్ల ద్వారా సాగు చేస్తున్న రైతుల పంటలు ఎండు ముఖం పట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నేలకొరిగిన విద్యుత్ స్తంభాన్ని మరమ్మత్తులు చేసి విద్యుత్ సరఫరా చేయాలని రైతులు విద్యుత్ అధికారులను గత రెండు నెలలుగా మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని సంబంధిత రైతులు శుక్రవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో ఆందోళన వ్యక్తం చేశారు. మరోసారి తమ మొరను అధికారులకు చెప్పుదామని సబ్ స్టేషన్ కు వస్తే విద్యుత్ ఏఈ, లైన్మెన్ ఎవరూ కూడా అందుబాటు లేకపోవడంతో రైతులు ఆవేదన కనపరిచారు. గత రెండు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు స్పందించడం లేదని వారు వాపోయారు. సంబంధిత సిబ్బంది డిమాండ్ మేరకు పదివేల రూపాయలు ఇవ్వడానికి తాము అంగీకరించిన పనులు మాత్రం చేయడం లేదన్నారు. తమ పొలాల్లో పంటలు ఎండు ముఖం పట్టిన అధికారులు కనిక రించడం లేదని విద్యుత్ అధికారుల పని తీరు వల్ల తాము నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా సంబంధిత జిల్లా ఉన్నత అధికారు లు తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి తమను ఆదుకోవాలని రైతులు రహీం, గఫార్, నిజాముద్దీన్ కోరారు.

# ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిఆర్ఎస్ కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ తన స్థాయిని దిగజార్చి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సౌమ్యంగా వ్యవహరిస్తున్నారని, ఆ స్థానంలో తాను ఉంటే వారిని క్షమించేవాడిని కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో బీఆర్ఎస్ కుట్రలు జరిగినట్లు కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలను కూలగొట్టి, అధికారాన్ని సుస్థిరం చేసుకోవడంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్ అమలు చేసినట్లు ఆరోపించారు. తన ప్రభుత్వానికి పచ్చ జెండా చూపిన ప్రజలు ఇప్పుడు ఆ కుట్రలపై ప్రశ్నిస్తారని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సంచలన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్ పై చేసిన ఈ ఆరోపణలకు ప్రతిస్పందన ఎలా ఉంటుందనేది చూడాల్సి ఉంది. తెలంగాణ రాజకీయాల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం కక్షసాధింపుల రాజకీయాలకు దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. కానీ గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పక్షపాత చర్యలకు పాల్పడి, ప్రతిపక్షాలను పూర్తిగా క్షీణింపజేసే కుట్రలకు తెరతీసిందని ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ప్రలోభాలపాలుచేసి తమ పార్టీలోకి చేరుస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంగతీసిందని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని, వారికి ప్రజలు సమాధానం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌తోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి జైలు పాలవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.



కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించుకోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు : రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ**

**గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి**

**రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**కొత్తగూడెం కలెక్టరేట్/ జనవరి 04 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం



రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్%డ% బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టేలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ.. జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించరు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులతో మాట్లాడుతూ.. జిల్లాలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే రహదారులను గుర్తించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల రహదారుల వెంట అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులకు మరియు ప్రజలకు రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాధనతో మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధ్యం..

**లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో చీఫ్ మెంటర్ భవాని శంకర్**

హైదరాబాద్(ప్రజాజ్యోతి): విద్యార్థులు సాధన చేస్తే మొదటి ప్రయత్నంలోనే సివిల్స్ సాధించడం అంతా కష్టమేమీ కాదని 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటార్ డాక్టర్ భవాని శంకర్ అన్నారు.. శనివారం ఉప్పల్ లోని లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలలో 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ, వింగ్స్ మీడియా మరియు G5 మీడియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని



మాట్లాడారు. అందరూ అనుకునే విధంగా సివిల్ సర్వీసెస్ అంత కష్టమేమీ కాదని ఒక క్రమ పద్ధతిలో ప్రణాళిక వేసుకొని చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించడం సులభతరం అవుతుందని అన్నారు. దానికి ఉదాహరణగా గతంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సంబంధించిన పేపర్లలో వచ్చిన ప్రశ్నలను ఆధారంగా ఎంతో సులభతరంగా అర్థం అవుతుందని విద్యార్థులకు సూచించారు. సివిల్ సర్వీసెస్ కి ఏ విధంగా ప్రిపేర్ కావాలి ఎన్ని స్టేజిలలో ఉంటుంది దానికి కావలసినటువంటి సమాచారాన్ని విద్యార్థులకు అందించారు. ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని వారికి కావలసినటువంటి సమాచారాన్ని సేకరించుకుంటే ఇతర పరీక్షల కంటే సులభంగా సివిల్స్కు చేరువ కావచ్చని సూచించారు. అనంతరం 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ రాసిన పుస్తకాలను ఓపెన్ చేసి లైబ్రరీకి అందజేశారు... అవగాహనలో భాగంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన వివరణ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బ్రదర్ అరుణ్ ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ సాధన శ్రీవత్సవ, అధ్యాపకులు వరుణ్ ,వాసవి, వేణుగోపాల్, దీపిక వింగ్స్ మీడియా తరుపున గిరి ప్రకాష్ , గణేష్ మరియు మహేష్ పాల్గొన్నారు...

## కేటీఆర్‌పై పెట్టిన కేసు దేశంలోనే చెత్త కేసు

మొదటిపేజీ తరువాయి..

దోచుకుని, ఢిల్లీకి కప్పం కట్టారని కేఏ పాల్ ఆరోపించారు. త్వరలో రైతులకు ప్రభుత్వం చేసింది నష్టాన్ని ఇంటింటికి తీసుకెళ్తామని తెలిపారు. ఇతర పార్టీల వారు ఏమైనా నగదు, గిఫ్ట్ లు ఇస్తే తీసుకోండి ఓటు మాత్రం



తమ పార్టీకే వేయండని కేఏ పాల్ కోరారు. ప్రజాశాంతి పార్టీ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని కేఏ పాల్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఊడిపోయే ముక్కు లాంటి పదవి ఎప్పుడు ఊడిపోతుందో తెలియదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి తానంటే చాలా ఇష్టమని.. ఆయనను ఐదు సార్లు కలిశానని చెప్పారు. సీఎంగా రేవంత్ రెడ్డి లక్ష కోట్లు అప్పు చేశాడు.. ఇంకో లక్ష కోట్లు అప్పు చేస్తాడని అన్నారు. తాను అధికారంలోకి వస్తే లక్ష కోట్లు తీసుకుని వస్తానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ వ్యవస్థను పాడు చేయడానికి చంద్రబాబు తీసుకుని వచ్చాడు.. వర్గీకరణ కోసం మాలలు, మాదిగలు కొట్టుకుంటున్నారని కేఏ పాల్ తెలిపారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒలంపియాడ్ శిక్షణ ప్రారంభం

**విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన కలిగి ఉండాలి**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 4, (ప్రజాజ్యోతి)** విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన కలిగి ఉండాలని,వాటిలో పాల్గొనేందుకు ఆసక్తి ప్రదర్శించాలని పామెల సత్పత్తి ఐఏఎస్ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ కరీంనగర్, సిహెచ్ వి.ఎస్ జనార్దన్ రావు జిల్లా విద్యాశాఖ




అధికారి, కరీంనగర్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, ఇతర అతిథులతో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒలంపియాడ్ శిక్షణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు పోటి ప్రపంచంలో వివిధ పోటీ పరీక్షల పట్ల చక్కటి అవగాహన ఉండాలని, వాటిని విశ్లేషించి వాటిలోని విషయాలను సమగ్రంగా ఆలోచించి పోటీ పరీక్షల్లో పాల్గొనాలని, విజయం సాధించాలని చెప్పారు.భారతదేశ వివిధ పోటీ పరీక్షల నిర్వహణకు, కేంద్రాలకు నిలయమని, చాలామంది విద్యావంతులు ఉన్నారని, మేధావులు పుట్టినటువంటి ప్రదేశం భారతదేశం అని గర్వంగా చెప్పచ్చని వారు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థమై నేడు అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ప్రత్యేక సౌజన్యంతో విద్యార్థులకు సైన్స్, మ్యాథ్ లో రాణించడానికి, ఖ్యాతి గడించడానికి ప్రముఖ పోటీ పరీక్షల సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని ఫౌండేషన్ ఇస్తున్నామని చెప్పారు.ఈ అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అంశాలలో పట్టు సాధించి విజయం వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ ఫౌండేషన్ ను బయట పొందాలనుకున్న వారు డబ్బులు వెచ్చించాల్సిందేనని, నేడు వారు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా కోచింగ్ అందించడం చాలా గొప్ప విషయమని, ఆదర్శనీయమని కొనియాడుతూ వారి విద్యా సంస్థల్లో క్రమశిక్షణ, నాణ్యత పరంగా చాలా మంచి పేరు ఉందని చెప్పారు.

జనార్ధన్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు గణిత,సైన్స్ అంశాలలో పట్టు సాధింప చేయడానికి భవిష్యత్తులో వారు రాయబడేటువంటి పోటీ పరీక్షలను మరింత సులభతరం చేయడానికి ప్రాథమికంగా నేడు వారికి ఫౌండేషన్ క్లాసులు ప్రారంభించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు.ఇట్టి కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ హితానికై నిర్విరామంగా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్, విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ చక్కటి ప్రణాళికలతో విద్యార్థులందరూ విజయాన్ని సాధించాలని చెప్పారు.విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అత్యున్నత శిఖరాలను అధిరోహించే విధంగా, కోర్సులో నైపుణ్యం పొందిన ఉపాధ్యాయులుచే అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు కోచింగ్ అందించడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం సమన్వయంతో విద్యార్థులకు అన్ని కోణాలలో విషయాలను నేర్పించడం జరుగుతుందని చెప్పారు.జిల్లా కలెక్టర్ అనేక కార్యక్రమాలను రూపొందిస్తున్నారని వారు తీసుకునే చొరవ చాలా అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కోచింగ్ సమన్వయకర్తలు అశోక్ రెడ్డి, నాణ్యత సమన్వయకర్త, జైపాల్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముంబైలో దారుణ అత్యాచార ఘటన

ముంబై,జనవరి4(ప్రజాజ్యోతి): ముంబైలో దారుణం జరిగింది. విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టాల్సిన గురువులే అకృత్యాలకు తెగబడుతున్నారు. స్కూల్‌లో ఒంటరిగా ఉన్న 12 ఏళ్ల బాలికపై పీటీ టీచర్ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. డిసెంబర్ 27న జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలికను బెదిరించడంతో ఇన్ని రోజులకు బయటపడింది. ముంబైలోని దాదర్ పాఠశాల గదిలో బాలిక ఒంటరిగా ఉంది. దీన్ని గమనించిన పీటీ టీచర్(38).. గది తలుపువేసి కౌగిలించకున్నాడు. అనంతరం ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఎవరికీ చెప్పొద్దని హెచ్చరించాడు. అయితే బాలిక భయంతో ఎవరికీ చెప్పలేదు. అయితే స్నేహితురాలికి తెలియజేయగా.. ఆమె క్లాస్ టీచర్‌కు సమాచారం ఇచ్చింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యయుడితో కలిసి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి శుక్రవారం నిందితుడైన ఉపాధ్యాయుడిని అరెస్ట్ చేశారు. అమ్మాయి తరగతి గదిలో ఒంటరిగా ఉన్నప్పుడు చూసి.. పీటీ టీచర్ అత్యాచారం చేసినట్లుగా సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. ఇదిలా ఉంటే పీటీ టీచర్ ఏడేళ్లుగా స్కూల్‌లో పని చేస్తున్నాడు. ఇలాంటి అకృత్యాలకు ఇంకెన్ని పాల్పడ్డోడన్న విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. గతంలో ఇతర బాలికలను కూడా వేధించిన సందర్భాలు ఉన్నాయేమోని పరిశీలిస్తున్నారు. నిందితుడిని కస్టడీ కోరతామని పోలీసులు తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967